News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :186 | ఖమ్మం | శుక్రవారం, ఆగస్టు 23, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## నిర్లక్ష్యంతోనే
# ఈ ఘోరం

- పరిశ్రమల భద్రతా ప్రమాణాల విషయంలో కఠినంగా ఉంటాం
- ఎసెన్షియా తరహా ప్రమాదాల వల్లే రాష్ట్రంలో ఐదేళ్లలో 120 మంది మృతి
- ప్రమాదాల నివారణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలన్నీ ఒకే గొడుగు కిందకు
- సీఎం చంద్రబాబు

పెట్టుబడులు పెడుతున్నాం, ఇష్టానుసారంగా వ్యవహరిస్తాం అంటే కుదరదు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులను ఆహ్వానిస్తాం, అదే సమయంలో భద్రత ప్రమాణాలు పాటించే విషయంలోనూ కఠినంగా ఉంటా.
చంద్రబాబు

ఎసెన్షియా కంపెనీ నిర్లక్ష్యం కారణంగానే ఇంత ఘోర ప్రమాదం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. వేపర్ క్లౌడ్ ఎక్స్‌ప్లోరేషన్ రాకుండా నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ ఘటన జరిగేది కాదని అధికారులు చెప్పారన్నారు. పరిశ్రమ యాజమాన్యం ప్రామాణిక నిర్వహణ పద్ధతులను పాటించలేదని గుర్తు చేశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో ఘోర ప్రమాదం సంభవించిన ఎసెన్షియా కంపెనీని గురువారం ఆయన పరిశీలించారు. ప్రమాద తీవ్రతను చూసి చలించిపోయారు. ఉన్నతాధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలతో సమీపంలోని లారస్ కంపెనీలో సీఎం సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'రెడ్ కేటగిరీలో ఉన్న పరిశ్రమలన్నీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మీ పరిశ్రమల్లో అంతర్గత ఆడిట్ చేసుకోండి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ వేదిక నుంచే పారిశ్రామికవేత్తలందరికీ పిలుపునిస్తున్నాం. పరిశ్రమల్లో తనిఖీల పేరుతో మేం వేధింపులకు పాల్పడం. కర్మాగారాలు, కాలుష్య నియంత్రణ, పరిశ్రమలు, అగ్నిమాపకదళం ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలన్నింటినీ ఒక గొడుగు కిందకు తీసుకువస్తాం. వారందరితో బృందంగా తనిఖీలు చేయిస్తాం. వాటి నివేదికలను ఆన్‌లైన్‌లో పెడతాం. లోపాలను సరిదిద్దుకోవడానికి వాటికి కొంత సమయం ఇస్తాం. ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీల్లో లోపాలను గుర్తించేందుకు నమూనాగా ఇతర శాఖలతో మరోసారి ఆడిట్ చేయిస్తాం' అని చెప్పారు.


**ఇంత మంది చనిపోతే యజమాని రారా?**

ఎసెన్షియా పరిశ్రమ యాజమాన్యంలో గొడవలున్నాయని తెలిసిందని చంద్రబాబు పేర్కొన్నారు. యాదగిరిరెడ్డి అనే వ్యక్తి కంపెనీ పెట్టారని, తర్వాత డెక్కన్ కెమికల్స్ భాగస్వామిగా వచ్చిందని.. ఈ ఇద్దరి మధ్య వివాదాలు తలెత్తాయని చెప్పారు. వాటి ప్రభావం ఈ ప్రమాదం మీదా కనిపిస్తోందన్నారు.

వివరాలు 2లో..

# రూ.2లక్షల రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టం

- రుణమాఫీ హామీ నెరవేర్చలేదు
- రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలె
- మాజీ మంత్రి హరీష్ రావు
- రుణమాఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు



ఎలాంటి కొర్రీలు, ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడారు. "రూ. 2లక్షల వరకు రుణమాఫీకి రూ. 49వేల కోట్లు అవుతాయని సీఎంకు బ్యాంకర్లు చెప్పారు. మంత్రివర్గంలో దీనికి రూ. 31వేల కోట్లు అని పేర్కొంటూ తీర్మానం చేశారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు రుణమాఫీకి రూ. 26వేల కోట్లు కేటాయించారు. వందశాతం రైతుల రుణాలు మాఫీ చేసినట్లు సీఎం చెబుతున్నారు.

వివరాలు 2లో..

# గుజరాత్ దుష్టచతుష్టయం దేశాన్ని పట్టి పీడిస్తోంది

- హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్రం వైఖరిని నిరసిస్తూ దేశంలోని ఈడీ కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ ఆందోళనలు
- హైదరాబాద్‌లో ధర్నాలో పాల్గొని ప్లకార్డ్ ప్రదర్శించిన ముఖ్యమంత్రి
- 16 మంది ప్రధానుల కంటే మోదీ రెండింతలు అప్పులు చేశారని విమర్శ





ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీకి వ్యతిరేకంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ అధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకొని కొందరికి మాత్రమే లబ్ధి చేకూరేలా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా అదానీకి లబ్ధి చేకూరుస్తున్నారని, దీనిని నిరసిస్తూ దేశంలోని అన్ని ఈడీ కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం నాడు ఆందళనలు నిర్వహించింది.ఇందులో భాగంగా రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..

# చలో.. 'సీప్లేన్'లో విహరిద్దాం

## నిర్వహణ నిబంధనల సరళీకరణ

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



పర్యాటక అభివృద్ధి కోసం సీప్లేన్ కార్యకలాపాలకు సహకారం అందించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. నీటిపై ల్యాండ్ అవ్వడమే కాక, టేకాఫ్ జరిపే సీప్లేన్ కార్యకలాపాలకు సంబంధించిన నియమావళిని కేంద్ర పౌర విమానయాన శాఖ సరళీకరించింది. షెడ్యూలేతర సంస్థలు కూడా సీప్లేన్ సేవలు అందించడానికి అనుమతిస్తూ, 'సరళీకృత సర్టిఫైడ్ ప్రక్రియ'ను ప్రవేశపెట్టింది. ప్రాంతీయ విమాన అనుసంధాన పథకమైన ఉడాన్ కింద ఈ సీప్లేన్ కార్యకలాపాలను ప్రోత్సహిం చనున్నారు.

**వాటర్ డ్రోమ్ లైసెన్సు అక్కర్లేదు**

డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్

వివరాలు 2లో..

# మోదీ గారూ... మీ ప్రవర్తన చాలా సిగ్గుచేటు




- అదానీని కాపాడేందుకు మోదీ కుటిల యత్నాలు చేస్తున్నారన్న షర్మిల
- బ్రిటీష్ వారితో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్ దని వ్యాఖ్య
- కార్పొరేట్ల రిమోట్ తో మోదీ సర్కార్ నడుస్తోందని ఎద్దేవా

వివరాలు 2లో..

# రక్షిత అడవిలో అక్రమ మైనింగ్

- గుర్తించిన గనుల శాఖ
- సాలార్‌పూర్‌లో క్వార్ట్జ్‌తవ్వకాలపై నిషేధం
- ఉమ్మడి సర్వే చేయించాలని రంగారెడ్డి జిల్లా
- కలెక్టర్‌కు గనులశాఖ డైరెక్టర్ లేఖ



రక్షిత అటవీ ప్రాంతాలకే రక్షణ లేకుండా పోయింది. అడవుల్ని కాపాడుకోవాల్సిన అటవీశాఖ వాటి సంరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. అటు శాఖాపరంగా సరైన విధానం లేకపోవడం, ఇటు క్షేత్రస్థాయి అధికారుల

వివరాలు 2లో..

# సంతాపం తెలిపి, పరిహారం ఇస్తే సరిపోదు

- అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో ప్రమాదం బాధాకరమన్న పవన్
- సంస్థ యాజమాన్యం నిర్లక్ష్యం ఉన్నట్టుగా తెలుస్తోందని వ్యాఖ్య
- ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్న పవన్



అచ్యుతాపురంలోని ఫార్మా కంపెనీలో చోటు చేసుకున్న ప్రమాదం చాలా బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ప్రమాదం వెనుక సంస్థ యాజమాన్యం

వివరాలు 2లో..

# జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ

- తెల్ల రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!
- తెల్ల రేషన్ కార్డుదారులకు జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామన్న మంత్రి
- రేషన్ బియ్యం పక్కదారి పడితే డీలర్‌షిప్ రద్దు చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక
- ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాల్లో డీలర్ల భర్తీకి చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడి

వివరాలు 2లో..



# నిర్లక్ష్యంతోనే ఈ ఘోరం

- మొదటి పేజీ తరువాయి

ఈ రోజు ఇంత పెద్ద ప్రమాదం జరిగినా, ఇంతమంది చనిపోయినా కంపెనీ యజమానులు రాకుండా ప్లాంట్ మేనేజర్‌కు అప్పగించేసి వెళ్లిపోయారని అసహనం వ్యక్తం చేశారు. 'ఈ కంపెనీపై ఉన్నతస్థాయి కమిటీ వేశాం. పరిశ్రమలో ఏం జరిగింది, కారణాలేంటి, ఎవరి లోపం ఉందనేది నివేదికలో తెలుస్తుంది. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గతంలో అధికారులు లోపాలను గుర్తించి ఏమైనా సూచనలు చేశారా.. వాటిని సరిచేయించడానికి ప్రయత్నించారా లేదా అన్నది పరిశీలన చేయిస్తాం. అధికారుల తప్పిదముంటే వారిపైనా చర్యలుంటాయి' అని హెచ్చరించారు.

**గత ప్రభుత్వ వైఫల్యం వల్లే ప్రమాదాలు**

పరిశ్రమల్లో ప్రమాదాలకు వైకాపా సర్కారు వైఫల్యాలే కారణమని సీఎం చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వం పరిశ్రమల్లో భద్రతను గాలికొదిలేసిందని, ఆ పార్టీ నేతలు యాజమాన్యాలను బెదిరించి లూటీ చేశారని ధ్వజమెత్తారు. విశాఖపట్నంలో 2020లో ఎల్‌జీ పాలిమర్స్ కంపెనీలో ప్రమాదానికీ వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆయన ఆరోపించారు. ఆ ఘటన తర్వాత హై పవర్ కమిటీ వేసి, పరిశ్రమల్లో ప్రమాదాలపై రెండు జీఓలు జారీ చేసి విచారణ చేసినా.. బాధ్యులపై చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. దీనివల్లే రాష్ట్రంలో గత ఐదేళ్లలో పరిశ్రమల్లో 119 ప్రమాదాలు జరిగి, 120 మంది చనిపోయారని చంద్రబాబు వెల్లడించారు. ఇందుకు కారణమైన లోపాలన్నీ సరిచేస్తామని తేల్చిచెప్పారు.

**ఎసెన్షియా ఫార్మా కర్మాగారం ఎదుట బాధితుల బంధువులు**

**24 గంటల్లోగా పరిహారం**

ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిశ్రమ యాజమాన్యం నుంచే సమకూర్చుతున్నామని సీఎం ప్రకటించారు. ఈ సాయం 24 గంటల్లోనే అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. క్షతగాత్రులకూ వేగంగా పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు సుందరపు విజయ్‌కుమార్, పంచకర్ల రమేశ్‌బాబు తదితరులు ఉన్నారు.

**ఎసెన్షియా యాజమాన్యంపై కేసు**

ఎసెన్షియా కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మృతి చెందడం, పదుల సంఖ్యలో కార్మికులు గాయపడటంపై రాంబిల్లి తహసీల్దార్ భాగ్యవతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కంపెనీపై 106, 125(బి), 125 (1) భారత న్యాయసంహిత చట్టం ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరవాడ డీఎస్పీ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేయనున్నారు. ఎసెన్షియా కంపెనీని 2019లో అమెరికా భాగస్వామ్యంతో అచ్యుతాపురం సెజ్‌లో నెలకొల్పారు. ఇక్కడ క్యాన్సర్, పార్శ్వపు నొప్పి నివారణకు మందులు తయారు చేస్తున్నారు.

# చలో.. 'సీప్లేన్'లో విహరిద్దాం

- మొదటి పేజీ తరువాయి

(డీజీసీఏ) సడలించిన నిబంధనల కింద సీప్లేన్ కార్యకలాపాలకు వాటర్‌డ్రోమ్ లైసెన్సు అవసరం లేదని పౌర విమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు గురువారం ఇక్కడ చెప్పారు. తాజా వాణిజ్య పైలెట్ లైసెన్సు (సీపీఎల్) ఉన్న వారు నేరుగా సీప్లేన్ రేటింగ్స్‌ను పొంది, సీప్లేన్‌లను నిర్వహించొచ్చు. గతంలో అండమాన్ – నికోబార్, గుజరాత్‌లలో సీప్లేన్ కార్యకలాపాలు ఉండేవి. అయితే ఆర్థికంగా మనుగడ సాధించలేక మూతబడ్డాయి. ఈ నేపథ్యంలోనే సీప్లేన్ కార్యకలాపాలకు వయబులిటీ గ్యాప్ నిధులను కేంద్రం అందిస్తుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. భారత్‌లో విమానాలు, హెలికాప్టర్లు, సీప్లేన్ల డిజైన్, తయారీకి ముందుకొచ్చే కంపెనీలకు ప్రభుత్వం ప్రోత్సాహమిస్తుందన్నారు.

**విజయవాడ నుంచే శ్రీకారం**

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటి కొన్ని రాష్ట్రాలు సీప్లేన్ కార్యకలాపాలపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. అక్టోబరు నుంచి మొదలయ్యే సీప్లేన్ విమానాల డెమో, విజయవాడ నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు అస్సాం, గోవా, అండమాన్ – నికోబార్, లక్షద్వీప్, హిమాచల్ ప్రదేశ్ వంటి 18 ప్రాంతాల్లో వాటర్ ఏరోడ్రోమ్‌లు ఏర్పాటు చేయాలన్న ప్రణాళికల్లో ప్రభుత్వం ఉంది. సాధారణ విమానాశ్రయాల్లో ఎలాగైతే విమానాల టేకాఫ్, ల్యాండింగ్ ఉంటుందో.. వాటర్ ఏరోడ్రోమ్‌లలో సీప్లేన్‌ల టేకాఫ్, ల్యాండింగ్ జరుగుతుంది. మూడేళ్లలో 100 మార్గాల్లో ఇవి నడిచేలా చూడాలన్నది ప్రభుత్వ ప్రణాళిక. వీటివల్ల పర్యాటకం అభివృద్ధి చెందుతుంది. చిన్న నగరాలకు విమాన సేవల కోసం అమలు చేస్తున్న ఉడాన్ పథకం గడువు రెండేళ్లలో ముగియనుండగా, మరో పదేళ్లపాటు పొడిగించాలని కేంద్రం భావిస్తున్నట్లు మంత్రి వివరించారు.

# రక్షిత అడవిలో అక్రమ మైనింగ్

- మొదటి పేజీ తరువాయి

చూసీచూడని వైఖరిని అక్రమార్కులు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. రాష్ట్రంలో పలు రక్షిత అటవీ ప్రాంతాల్లో అక్రమ మైనింగ్‌కు తెగబడుతున్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం సాలార్‌పూర్‌లో క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్ మైనింగ్‌కు రెండేళ్ల క్రితం ఇచ్చిన లీజులో కీలక కోణాన్ని గనులశాఖ గుర్తించింది. మైనింగ్ జరుగుతున్న ప్రాంతం రిజర్వు ఫారెస్ట్‌లోకి వస్తుందని అంచనాకొచ్చింది. వెంటనే ఆ ప్రాంతంలో క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్ తవ్వకాలను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై గనులశాఖ డైరెక్టర్ బీవీ సుశీల్‌కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు కొద్దిరోజుల క్రితం లేఖ రాశారు. ఎఫ్‌డీవో, రెవెన్యూ, మైనింగ్ శాఖలతో జాయింట్ సర్వే చేయించాలని కోరారు.

**అటవీ భూముల పక్కనే లీజులు..**

రాష్ట్రవ్యాప్తంగా అటవీ శాఖ భూములకు అనేక ప్రాంతాల్లో సరిహద్దు రాళ్లు లేవు. అడవుల్ని అనుక్షణం కంటికి రెప్పలా కాపాడాల్సిన అటవీశాఖలో కొందరు అధికారులు నిర్లక్ష్యం, మైనింగ్ వ్యాపారులతో కుమ్మక్కు కావడం రక్షిత అడవులకు తీరని నష్టం కలిగిస్తున్నాయి. పలుచోట్ల అటవీ భూముల పక్కనే మైనింగ్ లీజులు తీసుకుని.. అటవీ ప్రాంతంలో మైనింగ్ చేస్తున్నారు.

**అక్రమ తవ్వకాలపై ఆరా తీయడంతో..**

రాష్ట్రంలో గతంలో ఇచ్చిన మైనింగ్ లీజులపై గనులశాఖ సర్వే చేసింది. ఖనిజాల తవ్వకాలపై లీజుదారులు ఇచ్చిన లెక్కలు సరైనవేనా? అదనంగా తవ్వారా? లీజు ప్రాంతం వెలుపలా తవ్వకాలు జరిపారా అన్న విషయంపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా సాలార్‌పూర్ గ్రామంలో ఏప్రిల్ 13, 14 తేదీల్లో నిర్వహించిన డ్రోన్ సర్వేలో 'రామనూతల ఫారెస్ట్ బ్లాక్ 417 కంపార్ట్‌మెంట్‌లో క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్ మైనింగ్ జరుగుతున్నట్లు గుర్తించింది. సర్వే నం. 97 (ప్రభుత్వ భూమి) పేరుతో 4.654 ఎకరాల్లో క్వార్ట్జ్ మైనింగ్‌కు 2022 జులై 19 నుంచి అనుమతి ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అక్కడంతా రక్షిత అటవీ ప్రాంతంగానే ఉంది. లీజు మాత్రం ప్రభుత్వ భూముల (రెవెన్యూ గుట్టల) పేరుతో ఇచ్చినట్లు సమాచారం. 2023 డిసెంబరు నెలాఖరు వరకు పెద్దఎత్తున క్వార్ట్జ్ మైనింగ్ జరిగినట్లు సమాచారం.

వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలం గౌరారం రక్షిత అటవీ ప్రాంతంలో గతేడాది అక్రమ మైనింగ్ వెలుగులోకి వచ్చింది. అటవీశాఖ విజిలెన్స్ విచారణలో 4.7 ఎకరాల రక్షిత అటవీ ప్రాంతంలో తవ్వకాలు జరిగినట్లు నిర్ధారణ కావడంతో మైనింగ్ నిలిపివేయించారు.

తాండూరు అటవీ రేంజ్ పరిధిలోని గిరిగిట్‌పల్లిలో ఓ లీజుదారు అక్రమ మైనింగ్‌పై గతేడాది అటవీశాఖ నోటీసులిచ్చింది.

కడ్తాల్ మండలం చిపునూతల, పద్మల్ రక్షిత అటవీ బ్లాక్‌లో మైనింగ్ విషయంలో వివాదం ఉంది. కొంత అటవీ భూమిలో అక్రమ మైనింగ్ జరుగుతోందని అటవీశాఖ విజిలెన్స్ అధికారి ఏడాది క్రితం నివేదిక ఇవ్వగా, సర్వే ల్యాండ్ రికార్డ్సు శాఖ మరో రకంగా నివేదిక ఇచ్చినట్లు సమాచారం.

**డ్రోన్ సర్వేలో అటవీ భూమిగా..**

సాలార్‌పూర్ సర్వే నం.97లో డ్రోన్ సర్వే చేయగా రక్షిత అటవీ ప్రాంతంలో మైనింగ్ జరిగినట్లు వెల్లడైంది. జాయింట్ సర్వేతో తుది నిర్ణయం వచ్చేవరకు మైనింగ్‌ను నిషేధిస్తూ ఆదేశాలిచ్చాం.

**ఉమ్మడి సర్వే ఆధారంగా స్పందిస్తాం**

సాలార్‌పూర్‌లో మైనింగ్ అంశంపై గనులశాఖ లేఖ రాసిన మాట నిజమే. ఉమ్మడి సర్వేలో పాల్గొంటాం. మైనింగ్ ప్రాంతం రక్షిత అటవీ ప్రాంతంలో ఉందా.. వెలుపల ఉందా అనేది తేలుస్తాం.

# రూ.2లక్షల రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టం

- మొదటి పేజీ తరువాయి

ఆయన సొంతూరు కొండారెడ్డిపల్లెలో వందశాతం జరిగినట్లు నిరూపించాలని సవాల్ విసిరితే సమాధానం లేదు. ఆరు గ్యారంటీలు, ప్రజలకు ఇచ్చిన ఇతర వాగ్దానాల అమలుపై సమాధానం చెప్పే సత్తా లేదు. అసెంబ్లీలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నిస్తే ఆమెను అవమానించారు. భారాస హయాంలో లేని సాంకేతిక సమస్యలు ఇప్పుడెందుకు వస్తున్నాయి. రైతులు ఓట్లేసింది కాంగ్రెస్ నాయకులకు.. బ్యాంకు, వ్యవసాయాధికారులకు కాదు. రుణమాఫీ విషయంలో ఊరుకుంటే రైతుభరోసా అప్పుడు కూడా మోసం చేస్తారు. రైతులు కాంగ్రెస్ నేతల వెంటపడి నిలదీయాలి. ఇది తొలి అడుగు మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టం" అని కేటీఆర్ అన్నారు.

# గన్ పార్క్ దగ్గర కాంగ్రెస్ ఆందోళన.. అదానీ మెగా కుంభకోణంపై దర్యాప్తుకు డిమాండ్..



హ్యదరాబాద్ లోని గన్ పార్క్ దగ్గర కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది. అదానీ మెగా కుంభకోణంపై విచారణకు డిమాండ్ చేస్తూ ఆందోళనలకు దిగారు కాంగ్రెస్ నేతలు. మంత్రులు తుమ్మల, పొన్నం, ఎంపీలు మల్లు రవి, పెద్దపల్లి ఎంపీ గడ్డంవంశీకృష్ణ, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, దానం, జయవీర్ రెడ్డి, ఆందోళనల్లో పాల్గొన్నారు. సెబీ చైర్మన్ అక్రమాలపై విచారణకు కమిటీ వేయాలని నినాదాలు చేశారు. కాసేపట్లో గన్ పార్క్ నుంచి ఈడీ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లనున్నారు కాంగ్రెస్ నేతలు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ హాజరుకానున్నారని సమాచారం.

# మోదీ గారూ... మీ ప్రవర్తన చాలా సిగ్గుచేటు

ప్రధాని నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. ప్రముఖ వ్యాపారవేత్త అదానీని కాపాడేందుకు మోదీ కుటిల యత్నాలు చేస్తున్నారని ఆమె విమర్శిం చారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా బ్రిటీష్ వారిపై పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆమె అన్నారు. అలుపెరుగని పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందని చెప్పారు. మోదీ హయాంలో కార్పొరేట్ శక్తులు ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నాయని... ప్రజల ఆస్తులను దోచుకుంటున్నాయని విమర్శించారు. ప్రజలను లూటీ చేస్తున్న జలగలను తరిమికొడతామని చెప్పారు. కార్పొరేట్ల చేతిలో ఉన్న రిమోట్ కంట్రోల్ తో మోదీ సర్కార్ నడుస్తోందని అన్నారు. దేశాన్ని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ మరో పోరాటం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకుని, ప్రతిపక్షాల మీద కక్షపూరిత దాడులకు పాల్పడే మోదీ నియంత పాలనపై కాంగ్రెస్ పోరాడుతుందని అన్నారు. అదానీ కోసం దేశాన్ని దారుణ పరిస్థితుల్లోకి మోదీ నెట్టేశారని చెప్పారు. అదానీ వ్యాపారాలపై దర్యాప్తును ప్రారంభించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అదానీ విషయంలో మోదీ ప్రవర్తిస్తున్న తీరు సిగ్గుచేటని మండిపడ్డారు.

# జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ

తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి గుడ్ న్యూస్ చెప్పింది. ఈ రేషన్ కార్డుదారులకు వచ్చే జనవరి నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం వెల్లడించారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలా చేస్తే డీలర్‌షిప్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాలకు సంబంధించి... 1,629 రేషన్ డీలర్ల భర్తీకి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## సంతాపం తెలిపి, పరిహారం ఇస్తే సరిపోదు

నిర్లక్ష్యం ఉన్నట్టుగా తెలుస్తోందని చెప్పారు. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని గతంలో చాలా సార్లు చెప్పామని అన్నారు. ప్రజలు, కార్మికుల భద్రత కోసం సేఫ్టీ ఆడిట్ చేయించాలని చెప్పారు. కాలుష్య నియంత్రణ శాఖ తన పరిధిలో ఉందని... భద్రత వేరే శాఖ కిందకు వస్తుందని అన్నారు. మంగళగిరిలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రతి వారం ఏదో ఒక ప్రమాదం జరగడం బాధను కలిగిస్తోందని పవన్ చెప్పారు. సంతాపం తెలిపి, పరిహారం ఇస్తే సరిపోదని అన్నారు. రాబోయే 3 నెలల్లో పరిశ్రమల భద్రతపై కార్యాచరణ సిద్ధం చేస్తామని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పవన్ తెలిపారు. పంజాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతంపై ఎన్డీయే కూటమి హామీ ఇచ్చిందని చెప్పారు. పంచాయతీ రాజ్ మలిదశ సంస్కరణలు మొదలుపెట్టామని తెలిపారు. ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంచేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

# గుజరాత్ దుష్టచతుష్టయం దేశాన్ని పట్టి పీడిస్తోంది

- మొదటి పేజీ తరువాయి

సీఎం మాట్లాడుతూ... అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారన్నారు. భారత్‌కు రూ.183 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, ఇందులో 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే ప్రస్తుత ప్రధాని మోదీ రెండింతలు అప్పుచేశారని విమర్శించారు. తన పరివారాన్ని కాపాడుకోవడానికే ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

దేశాన్ని మోదీ, అమిత్ షా, అదానీ, అంబానీ చెరబట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ మెగా కుంభకోణంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సెబీ చైర్ పర్సన్ అక్రమాల పైనా జేపీసీ వేయాలన్నారు. ఇప్పుడు తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఉందన్నారు. కాగా, ఈ ఆందోళనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి సత్యం విజయం సాధిస్తుందని ప్లకార్డును ప్రదర్శించారు. మోదీ, అమిత్ షా, అదానీ, అంబానీ ఈ నలుగురి దుష్ట చతుష్టయం .. దేశాన్ని పట్టి పీడిస్తోందన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. మోడీ ప్రజల సొమ్మును షేర్ మార్కెట్ల ద్వారా అదానీకి దోచిపెడుతున్నారని అనినారు. హిండెన్ బర్గ్ నివేదికపై విచారణ జరిపించాలన్నారు. సెబీ చైర్మన్ పై ఆరోపణలపై చట్ట సభల్లో కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. అదానీని కాపాడేందుకే మోదీ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అదానీపై జేపీసీతో విచారణ జరిపించాలని రాహుల్ పార్లమెంట్ లో డిమాండ్ చేస్తే మోదీ తప్పించుకున్నారని అన్నారు. సమాధానం చెప్పలేక నాలుగు రోజుల ముందే పార్లమెంట్ ను వాయిదా వేశారన్నారు. దేశాని నలుగురు గుజరాతీలు దోచుకుంటున్నారు..మోదీ,అమిత్ షా అంబానీ,అదానీలకు దోచి పెడుతున్నారు.. బీజేపీ దోపిడిపై బీఆర్ఎస్ ఎందకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. దేశానికి బీజేపీ ముప్పులా మారింది..ప్రతి చిల్లర విషయంలో స్పందించే కేటీఆర్ దీనిపై ఎందుకు స్పందించరు..అదానీ అవినీతిపై కేసీఆర్,కేటీఆర్ ఎందుకు స్పందించరు అని అన్నారు. ఇందిరా గాంధీ బ్యాంకులను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చారని గుర్తు చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

**అదానీ ఆస్తులపై ఈడీకి ఫిర్యాదు**

సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ధర్నా అనంతరం అదానీ ఆస్తుల వ్యవహారంపై ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అదానీ కుంభకోణంపై విచారణ జరపాలని వినతిపత్రం ఇచ్చారు.

# ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత... ఎయిమ్స్‌కు తరలింపు

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అస్వస్థతకు గురయ్యారు. జైలు డాక్టర్ల సూచనల మేరకు అధికారులు ఆమెను
దేశ రాజధానిలోని ఎయిమ్స్‌కు తరలించారు. ఆసుపత్రిలో ఆమెకు పరీక్షలు నిర్వహించారు. కవిత వైరల్ ఫీవర్, గైనిక్ సమస్యలతో బాధపడుతున్నట్లు డాక్టర్లు తెలిపారు. అంతకుముందు, జులై 16న కవిత జైల్లోనే అస్వస్థతకు గురయ్యారు. అప్పుడు ఆమెకు జ్వరం రావడంతో పశ్చిమ ఢిల్లీలోని హరి నగర్‌లో గల దీనదయాళ్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఆమెను తిరిగి జైలుకు తీసుకువెళ్లారు. ఇప్పుడు ఆమెకు ఎయిమ్స్‌లో చికిత్స అందిస్తున్నారు. కవిత గత ఐదు నెలలకు పైగా తీహార్ జైల్లో ఉంటున్నారు. ఇటీవల ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. ఆలోగా ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో 23వ తేదీలోగా రిజాయిండర్ దాఖలు చేయాలని కవిత తరఫు న్యాయవాదులను ఆదేశించింది.

## పద్మ విభూషణ్ చిరంజీవి పుట్టినరోజు వేడుక ఘనంగా చేగుంటలో. స్టాలిన్.నర్సింలు అధ్యక్షతన

సి.కే న్యూస్ ఆగస్టు 23 రిపోటర్ ( కొండి శ్రీనివాస్)



మెదక్ జిల్లా చేగుంట.మండల పట్టణ కేంద్రంలో ఆగస్టు 22.గురువారం.నాడు డాక్టర్ పద్మభూషణ్ .%శ్రీ%మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు స్టాలిన్ నర్సింలు ఆధ్వర్యంలో. ఘనంగా నిర్విహించి కేక్ కట్ చేసి 69వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి వీరాభిమానీ.స్టాలిన్ నర్సింలు. చేగుంట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రవేట్ ఆస్పత్రిలో మరియు అంగన్వాడి కేంద్రంలో. పిల్లలకు మరియు పేషెంట్లకు పండ్లు బ్రెడ్ లు పంపిణి చేయడంజరిగింది .ఈ కార్యక్రమంలో చిరంజీవి విరా అభిమాని.స్టాలిన్ నర్సింలు సోమరాజు. కే.బాబు. స్వామి.రవి శ్రీకాంత్ . గణేష్. తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ సిటిజన్స్ తమ శేష జీవితాన్ని ఆహ్లాదంగా గడపాలి.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 22,
సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా భద్రాచలం పట్టణం లోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, భద్రాచలం డివిజన్ కార్యాలయంలో వయోవృద్ధుల కు వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించుట కు గురించి మండల న్యాయ సేవా సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అధ్యక్షులు
బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు భద్రాచలం జ్యూడిసియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా,
అతిథులుగా టి చైతన్య భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, పామరాజు తిరుమలరావు, ఎం. వి. రమ, పట్టణ సి ఐ సంజీవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సీనియర్ సిటిజెన్స్ కోసం అమలులో ఉన్నది మెయింటనెన్స్ అండ్ వెల్ఫేర్ అఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. చైతన్య మెయింటనెన్స్ చట్టం, ఉచిత న్యాయ సహాయం కోసం, మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి సేవలు వివరించారు. పట్టణ సీఐ సంజీవరావు మాట్లాడుతూ, ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పోలీస్ స్టేషన్ కి వచ్చి తెలియ చేయండి అని తప్పకుండా సీనియర్ సిటిజన్స్ కు పోలీస్ వారి సహాయం ఉంటుందని తెలిపారు. చట్టాల పట్ల అవగాహన కల్పించిన న్యాయమూర్తికి, ఇతర న్యాయవాదులకు బందు వెంకటేశ్వరరావు, కె యస్. యల్ వి ప్రసాద్, మంగయ్య, కృష్ణ మూర్తి ధన్యవాదములు తెలిపారు. ముందుగా మొదటి శ్రేణి న్యాయాధికారి ఎం వెంకటేశ్వర్లుకి బందు వెంకటేశ్వర రావు, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, డి కృష్ణమూర్తి, మాదిరెడ్డి రామ్మోహనరావు, వై మంగమ్మ, రాజబాబు, సుబ్బయ్య చౌదరి, తదితరులు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం వెంకటేశ్వర్లు నిశాలువాలతో సన్మానించారు. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లుకి భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు టీ చైతన్యకు బొకే లు ఇచ్చి ఆహ్వానం పలికారు.
ఈ కార్యక్రమంలో నాలం సత్యనారాయణ, ఐ వి సత్యనారాయణ, అక్కయ్య, వి రాంబాబు, జగన్మోహనరావు, బి రాజు, కె ఎస్ ఏ ఎల్ ఎస్ ప్రభావతి. వీ రంగయ్య తదితరులు పాల్గొన్నారు. అత్యధిక సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చధనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.



స్వచ్చదనం – పచ్చధనం లో భాగం గా కల్లూరు పట్టణ నూతన బస్టాండ్ ప్రాంగణంలో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మొక్కలను నాటడం జరిగింది.
ఈ కార్యక్రమం లో కల్లూరు, పెనుబల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నిరజా ప్రభాకర్ చౌదరి, ఎంపీడీవో , ప్రభుత్వ అధికారులు,ఆషా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ కల్లూరు మండలం, పట్టణం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.-పి డి ఎస్ యు

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 22,గత కొన్ని ఏళ్లుగా టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో కళాశాల వద్ద నిరసన తెలపడం జరిగింది ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి జె గణేష్ మాట్లాడుతూ
ఎన్నో ఏళ్లుగా టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్న పట్టించుకునే వారే కరువయ్యారని తరగతి గదుల్లో నేల కుంగి ఉండే సరికి విద్యార్థులు కూర్చోవడానికి అసౌకర్యంగా ఉందని లైట్లు, ఫ్యాన్లు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, మంచినీరు, మరుగుదొడ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆట స్థలమంతా గడ్డి, పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉందని కళాశాలకు ప్రహరీ లేక రాత్రివేళ ఆకతాయిలకు అడ్డాగా మారిందని విద్యార్థులు సైకిల్ పెట్టుకోవడానికి స్టాండ్ కూడా లేదని కళాశాల ఆవరణను ఒకపక్క ప్రాథమిక ఆసుపత్రి ఏర్పాటు చేయగా, మరోపక్క పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారని కళాశాల ఆవరణను తమ అవసరాలకు అభివృద్ధి



పేరా వాడుకుంటున్న పాలకులు కళాశాల అభివృద్ధి చేయడం సమస్యలు పరిష్కరించడం ఎందుకు మరిచారని ప్రభుత్వాలు మారిన కళాశాల సమస్యలు పరిష్కరించడం లేదని తక్షణమే సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు తెలిపారు
ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, సాయి తేజ, సింధు, పల్లవి, చందు, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## రెక్కలు తెగిన బాల్యానికి బాధ్యులెవరు....

● బంగారు భవితనందించేదెవరు...





సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 22:పాపం,పుణ్యం,ప్రపంచ మార్గం
కష్టం,సౌఖ్యం,శ్లేషార్థాలూ
ఏమీ ఎరుగని పువ్వుల్లారా...
అయిదారేడుల పాపల్లారా....
మెరుపు మెరిస్తే వాన కురిస్తే,ఆకసమున హరివిల్లు విరిస్తే,అవి మీకే అని ఆనందించే కూనల్లారా...మీదే మీదే సమస్త విశ్వం
మీరే లోకపు భాగ్యవిధాతలు...ఉడతల్లారా! బుడతల్లారా!
ఇది నా గీతం వింటారా.... అంటూ కల్మషం లేని బాల్యానికి అక్షరాల ఆకారం ఇచ్చాడు మహాకవి శ్రీశ్రీ కానీ నేడు ఆ బాల్యానికి భరోసా ఇచ్చే వారు కరువౌతున్నారని ఈ సంఘటన చూస్తే అర్థమవుతుంది.సరిగ్గా నేటికీ 965 రోజుల క్రితం కుటుంబ పెద్దదిక్కుగా ఉన్న తండ్రిని కోల్పోయి బతుకు తెరువు కోసం జిల్లా కేంద్రానికి వచ్చారు ఈ కుటుంబం.వీరి బాధను అర్థం చేసుకొని సామాజిక కార్యకర్త ఒకరు 1098 కు ఫోన్ చేసి వీరికి రక్షణ తో పాటు పిల్లలకు చదువు,తల్లికి ఉపాధి కల్పించాలని అధికారులను కోరారు. అధికారులు మాత్రం వీరిని తీసుకెళ్ళి వివరాలు రాసుకుని వదిలి వేసారు. తినడానికి తిండి లేక, ఉపాధి అవకాశాలు లేక భిక్షాటన చేయడం మొదలుపెట్టారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ వీరు మద్యానికి, డిపో కల్లుకు బానిసలయ్యారు.అంతేకాదు అప్పుడప్పుడు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు సమాచారం.పిల్లల సంక్షేమం కోసం, ముఖ్యంగా తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకోసం ఎన్నో సంక్షేమ పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా,ఆపథకాలు వీరికి అందకపోవడం లో ఆంతర్యం ఏమిటి? దేశంలోని 6-14 సంవత్సరాల వయస్సు పిల్లల కొరకు తెచ్చిన "నిర్భంద విద్యా హక్కు చట్టం- 2009" కి వీరు అర్హులు కారా ? అని సామాజిక కార్యకర్తలు అడుగుతున్నారు. పసి పిల్లల సంరక్షణ కోసం అంగన్వాడీ కేంద్రాలు, బాలసదనం, మరియు చైల్డ్ కేర్ సెంటర్లు ఎన్ని ఉన్నా, వీరిని పట్టించుకునే వారు కరువయ్యారు.
అనాధలైన, తప్పిపోయిన 6 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారిని తల్లిదండ్రులకు అప్పగించాలని, లేదా బాలసదనం లో ఉంచి చదివించాలని సుప్రీం కోర్టు 2016 లో రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఏటా జనవరి ఒకటో తేదీ నుంచి 31 వ తేదీ వరకు "ఆపరేషన్ స్మైల్" పేరుతో జులై ఒకటో తేదీ నుంచి 31 వ తేదీ వరకు "ఆపరేషన్ ముస్కాన్" పేరుతో ప్రత్యేక దాడులు నిర్వహించి పిల్లలను గుర్తించి బాలల సంరక్షణ కమిటీ కి అప్పగిస్తున్నారు. కానీ జిల్లా కేంద్రం నగరం నడిబొడ్డున ఉన్న భువనగిరి బస్ స్టేషన్ లో భిక్షాటన చేస్తూ , దుర్భర జీవితం గడుపుతున్న,వీరిని మాత్రం గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందని సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. బాల్యం ఎంతో విలువైనది. పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకొనే భాద్యతలు తల్లిదండ్రుల పైనా, మరియు ప్రభుత్వల పైనా ఉంది. ఇప్పటికైనా భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి, తగిన వసతి కల్పించి, పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాలని, తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా ఆమె కు మెరుగైన చికిత్స చేయించాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.
పిల్లలను రక్షించండి, లేకుంటే సంఘం విద్రోహ శక్తులుగా మారే ప్రమాదం ఉంది
కొడారి వెంకటేష్.
సామాజిక కార్యకర్త.
గత రెండు సంవత్సరాలుగా భువనగిరి బస్ స్టేషన్ లో భిక్షాటన చేస్తూ గడుపుతున్న కుటుంబం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ డివిజన్ , దామెర ప్రాంతానికి చెందిన వారు. తల్లి హసీనా (30). పిల్లలు, రషీద్ (11) హైమ్మద్ (9) లు ఇప్పటికే మద్యానికి బానిసలయ్యారని, వీరిని ఇలాగే వదిలి పెడితే భవిష్యత్తులో సంఘ విద్రోహ శక్తులుగా మారే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరికి మంచి జీవితాన్ని ఇవ్వడానికి కృషి చేయాలని కోరారు.

## విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు అందజేత





సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 22:భువనగిరి పట్టణం లోని స్థానిక జలీల్ పురలో గల ఖదీం జామియా ఇస్లామియా అరబియా పాఠశాలలో కంటి లోపం ఉన్న పిల్లలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో గురువారం రోజున ఉచితంగా కళ్లద్దాలు అందజేయడం జరిగింది. ఈనెల మూడవ తేదీ నాడు పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందిదీనిలో భాగంగా ఈరోజు పిల్లలకు కళ్ళద్దాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికంతో కూడిన ఆహారం తీసుకుకోవాలని, క్యారెట్, కరివేపాకు ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తినాలని వారు పిల్లలకు సూచించారు. అదేవిధంగా సెల్ ఫోన్,టీవీ కి దూరంగా ఉండాలని వారు ఈ సందర్భంగా అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ శేక్.హమీద్ పాశ గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ కళ్ళను సక్రమంగా చూసుకోవాలని అదేవిధంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వారు పిల్లలకు సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి శారీరకంగా బలంగా ఉండటానికి ఆటలు ఆడాలని తెలిపారు. కష్టపడి ఇష్టంతో చదివి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ప్రధాన కార్యదర్శి కాజం అహ్మద్, కోశాధికారి రహీముద్దీన్, కార్యదర్శి సాధక్ అలి,సుజావుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

ఏ ఎస్ పి, అంకిత్ కుమార్ సంక్వార్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 22,ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని ఏ.ఎస్.పి, అంకిత్ కుమార్ సంక్వార్ అన్నారు. గురువారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సై మధు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ.ఎస్.పి, అంకిత్ కుమార్ సంక్వార్ మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణం పవిత్ర పుణ్యక్షేత్రం రాములవారి దర్శనానికి భక్తులు నిత్యం వస్తుంటారు. భక్తులు పట్ల ఆటో డ్రైవర్లు అంకిత భావంతో నడుచుకోవాలి. ఆటో డ్రైవరు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించడం తో పాటు ఆటోలకు టాప్ నెంబర్, ప్లేట్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, పట్టణంలో ఉన్న ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మావోయిస్టుల దుశ్చర్యను ఖండిస్తున్నాం.

– తడికల శివకుమార్( బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్).



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 22,
గత కొద్ది సంవత్సరాలుగా మావోయిస్ట్ (సిపిఐ ఎంఎల్) పార్టీ పని చేసిన దళిత యువతి బంటు రాధ ( 25) ను అతి కిరాతకంగా హత్య చేసి మళ్లీ తను ఉద్యమ ద్రోహి అని అందుకే చంపివేశామని నిస్సిగ్గుగా ప్రకటించుకోవడమేమిటని? పార్టీ కమాండర్ స్థాయి సేవలు అందించిన కృతజ్ఞత కూడా లేకుండా పోయిందా అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ పత్రికా ప్రకటన ద్వారా మావోయిస్ట్ లను ప్రశ్నించారు. ఉద్యమాల పట్ల అవగాహన లేని కౌమార దశలోనే రిక్రూట్ చేసుకొని అత్యంత పిన్న వయస్సులోనే అంతమొందించి గొప్పగా చెప్పుకోవడమేమిటని నిలదీశారు. సామాజిక సమానత్వం కోసం ఉద్యమమని గొప్పగా చెప్పుకొనే వారు మహిళను అందునా దళితురాలిని చంపి ఎవరికోసం ఉద్యమిస్తారని. ఉద్యమ సంస్థల్లోనే దళితులకు రక్షణ లేక పోతే మరెక్కడ లభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చర్ల మండలం లోని చెన్నాపురం గ్రామ శివారులో ఒక దళిత యువతి శవాన్ని దిక్కులేని విదంగా పడేసి వెల్లడం కలచివేసిందని అన్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం అయితే దళితుల ఆక్రోశం చూడవలసి ఉంటుందని ఇకనైనా వారి కుటుంబానికి క్షమాపనలు చెప్పి దళితుల పై ఇలాంటి దాడులు ఆపివేయాలని అన్నారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందరికి అమలు చెయ్యాలి- సండ్ర.



● రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సత్తుపల్లిలో సండ్ర నిరసన కార్యక్రమం.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.కీర్తి వస్తే వాళ్ళది అపకీర్తి వస్తే మాదని అన్నటు చేస్తున్నారు ఈ మంత్రులు అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో రైతు ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రుణమాఫీ అందరికి అమలు చేయ్యాలని డిమాండ్ చేస్తూ రైతులు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణామాఫీ చిత్తశుద్ధి లేని రుణామాఫీ అని తెలిపారు. ఎంత మందికి రుణామాఫీ ఇవ్వలో శాస్త్రీయంగా లేక్కలు లేకుండా చేశారన్నారు. రైతు లు రుణాలు తీసుకుంటే పై ఉన్న వడ్డి చెల్లిస్తేనే రుణా మాఫీ అవుతుందని ఇప్పుడు అంటున్నారని మండిపడ్డారు. అనేక సంకేతిక కారణాలు చెబుకుంటూ కాలం వెల్లబుచ్చుతున్నారన్నారు. గత పది సంవత్సరాలు అదే రైతులు అదే ఎకౌంట్స్ ఉన్నాయి అప్పుడు లేని సంకేతిక కారణాలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయి. ఎన్నికల్లో ప్రతి రైతుకు రుణామాఫీ అన్నారు. ఇప్పుడు అంక్షలు పెడుతున్నారు. 4000 కోట్లు వృద్ధుల పెంక్షన్ అపారన్నారు. విధి విధానాలు లేకుండా స్పష్టమైన రుణామాఫీ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రాజకీయంగా రుణామాఫీ చేశాం అని అనిపించుకోవాటానికే రుణామాఫీ చేశారా, రుణామాఫీ నుండి రైతులకు విముక్తి కల్పించటానికి చేశారా.. అని ప్రశ్నించారు. జిల్లాలో రుణామాఫీపై వివక్ష నెలకొందన్నారు. ఇప్పుడు ఉన్న జిల్లాలో ఇద్దరు మంత్రులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పని చేసిన వాళ్ళే ప్రభుత్వ పధకాలు అమలు చేసిన వాళ్ళే అన్నారు. ఇప్పుడు రెండు నెలలు ముందు పార్టీ మారీ పదువులు అనుభవిస్తున్నారన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ను పొగిడిన వాళ్ళే ఇప్పుడు తిడుతున్నారు.. ఈ జిల్లాలో ఉన్న మంత్రులన్నారు కీర్తి వస్తే వాళ్ళది అపకీర్తి వస్తే మానది అన్నటు చేస్తున్నారు ఈ మంత్రులని మండి పడ్డారు. వృద్ధులకు ఇవ్వాల్సిన పెంక్షన్ డబ్బులు ఆపి వేరే విధంగా ఉపయోగిస్తున్నారు. ఇలా చెయ్యటం మంచి పద్దతి కాదన్నారు. చివరి రైతు వరకు న్యాయం జరిగే వరకు ఆందోళ ఆగాదు. ఇది అంతం కాదు ఆరంభమే అన్నారు.
సీతారామ ప్రాజెక్టు హడావుడి గా చేశారు ఇప్పుడు నీళ్ళ వస్తున్నాయా? అని ప్రశ్నించారు. కేసిఆర్ చేసిన సీతారామ ప్రాజెక్టు ను వాళ్ళ గొప్పగా చెప్పుకుంటున్నారు,సీతారామ ప్రాజెక్టు పై అప్పట్లో
కేసిఆర్ ను పొగిడిన నోళ్ళే ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. రైతులకు న్యాయం జరిగేలా పోరాటం చేద్దామన్నారు. శాంతియుతంగా న్యాయం కోసం పొరడదామన్నారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం అని అన్నారు. నెలలు గడుస్తున్న ఎలాంటి ఉసు లేదని మండిపడ్డారు. కౌలు రైతులకు రైతుబందు అన్నారు అసలు రైతులకే దిక్క లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పెళ్ళిళ్ళు కాలేదా? తులం బంగారం ఎమైంది? అని ప్రశ్నించారు. ఆకాశమే హద్దుగా హామీలు ఇచ్చి విస్మరించారు. ప్రభుత్వ అధికారులను భాగస్వామ్యం చేసి రుణామాఫీ కానీ రైతులను గుర్తించి కారణాలు తెలిసుకొని చివర రైతు వరకు రుణామాఫీ వర్తించేలా చేయ్యాలన్నారు. ప్రశ్నిస్తే రైతులు మూరు?లని అంటున్నారు.. కేంద్రాని రాహుల్ గాంధీ ప్రశ్నించటం లేదా అన్నారు. కేంద్రంలో మీకు ప్రశ్నించే హక్కు ఎలా ఉందో రాష్ట్రం లో మాకు ఉందన్నారు. ప్రశ్నిస్తే ఆవహేళన చేస్తారా? అర్హత కలిగిన రైతంగాన్ని రుణామాఫీ వెంటనే చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసింది.

● బి ఆర్ ఎస్ ఏనుగుల రాకేష్ రెడ్డి



సి కె న్యూస్ ధర్మసాగర్ మండల హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్. బి ఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బీ అర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు రైతు రుణ మాఫీ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై బీ అర్ ఎస్ రణం ధర్నా కార్యక్రమం మండల కేంద్రంలోనీ ఏపీజీవీ బ్యాంకు వద్ద జరిగింది
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీ అర్ ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొన్నారు,
ఈ సంధర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం యెటువంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణ మాఫీ చేయాలి,చేయని పక్షన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేసారు,రైతులకు అండగా బీ అర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుంది అని తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల పార్టీ అధ్యక్షులు మునిగాల రాజు, జెడ్పి కొ ఆప్షన్ సభ్యురాలు జూబెదా - లాల్,మాజీ ఎంపీటీసీ బొడ్డు శోభ,సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్,ధర్మసాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు లాల్ మహ్మద్,చాడ కుమార్,లక్క శ్రీనివాస్,చంద్ర మౌళి, బెరే మధుకర్,స్టే.ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుర్రపు ప్రవీణ్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సూజు బెల్టు టైలు అందజేత



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 22:యాదాద్రి భువనగిరి జిల్లా ఇక్కుర్తి గ్రామానికి చెందిన ఐల గిరిధర్ ఇటీవల అకాస్మికంగా మృతి చెందడంతో వారి జ్ఞాపకార్థంగా గురువారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దడిగే పరశు రాములు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు షూజు బెల్టు టైలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, అబ్బులు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..




యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆగస్టు 22 సి కె న్యూస్ :డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. ఆలయ నియమ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయపరమైన శుద్ధి కార్యక్రమం చేపట్టిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ బందారపు బిక్షపతి మరియు నాయకులు ఎరుకల హేమేందర్ గౌడ్, గౌలికర్ రాజేష్, కాటబత్తిని ఆంజనేయులు, దుంభాల వెంకటరెడ్డి, గుండు నరసింహ లపై దేవాదాయ ధర్మాదాయ శాఖ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేయాలని నల్లగొండ డీసీసీబీ మాజీ చైర్మన్ డిమాండ్ చేశారు. గురువారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీస్ ఆఫీసర్ గారికి ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి ఆగస్టు 15 తారీకు వరకు పూర్తి స్థాయిలో రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేస్తానని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పై ఒట్టు వేసినందుకు, పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయనందుకు తప్పుడు వాగ్దానాలను మన్నించాలని స్వామివారిని వేడుకోని సంకల్పించారు. చేసినందుకు ఆయనపై ఈవో ఫిర్యాదు చేయగా యాదగిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసినట్టు గుర్తు చేశారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు ఆలయ శుద్ధి కార్యక్రమం పేరిట ప్రభుత్వ విప్ ఐలయ్య తన అనుచరులతో శుద్ధి కార్యక్రమం చేపట్టడం కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధన విరుద్ధమైననిన్నారు. వెంటనే హరీష్ రావు పై పెట్టిన కేసులను బీర్ల ఐలయ్య అతని అనుచరుల పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ దేవస్థానం ఉత్తర మాడవీధుల్లో తడిబట్ట స్నానం చేసి దేవునిపై ప్రమాణం చేస్తే మా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. అలాంటిది ప్రజల బాగోవును కోరుతూ హరీష్ రావు చేసిన సంకల్పంలో తప్పు పట్టడం కాంగ్రెస్ పార్టీకి సరైన పద్ధతి కాదన్నారు.

# గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 22,మణుగూరు ఏరియాలోని పికేఓసి ఏజెంట్ ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు గైర్హాజరు ఉద్యోగులకు గురువారం మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.
గత మూడు సంవత్సరాలలో 100 మస్టర్లు చేయని వారు మరియు 2024 సంవత్సరంలో మే నెల వరకు కనీసం 50 పనిదినాలు (మస్టర్లు) కూడా హాజరుకాని ఉద్యోగులకు మణుగూరు ఏరియా లోని అన్నీ గనులు/డిపార్ట్మెంట్ల నందు గైర్హాజరు అవుతున్న 72 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు. 32 మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ చేసి అవగాహన కల్పించడం జరిగింది. వారు విధులకు హాజరు కాకపోవ్వడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ సింగరేణి లాంటి గొప్ప సంస్థలో ఉద్యోగం దొరకడం అదృష్టమని, చిన్న చిన్న కారణాల తో విధులకు గైర్హాజరు కావడం వల్లన వ్యక్తిగతంగా వేతనాలు కోల్పోవ్వడంతో పాటు ఉత్పత్తి పరంగా సంస్థకు నష్టం వాటిల్లడం జరుగుతుందన్నారు. మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసినప్పట్టి పరిస్థితులు ఇప్పుడు లేవని, కావున ప్రతి యొక్క ఉద్యోగి తమ హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలుపంచు కోవాలని, సింగరేణి సంస్థ కల్పిస్తున్నా సదుపాయాలు మరెక్కడా లేవని, వ్యక్తిగత పనులు, అనారోగ్య సమస్యలు ఉంటే సంబందిత అధికారుల దృష్టికి తీసుకోవస్తే పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ఉద్యోగులు గైర్హాజరు కావడం వల్ల కుటుంబం ఆర్థికంగా చాలా నష్ట పోతుందన్నారు. ఉద్యోగులు గైర్హాజరు కాకుండా సక్రమంగా విధులకు హాజరు కావలిసినదిగా ఇప్పటికైనా ఉద్యోగులు క్రమం తప్పకుండ విధులకు హాజరు కావాలని, అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగన్నతులు పొందుతున్న వారిని ఆదర్శంగా తీసుకొని విధులకు సక్రమంగా హాజరుకావాలని, సింగరేణి సంస్థ ఉద్యోగులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు పర్యవేక్షిస్తామని, ప్రవర్తన మారకపోతే కంపనీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సూచించారు.
ఈ కార్యక్రమలలో ప్రాజెక్ట్ అధికారి పికేఓసి టి. లక్ష్మీపతి గౌడ్, డిజిఎం (ఐఈడి) కే శ్రీనివాస్ , డిజిఎం(పర్సనల్) ఎస్. రమేష్ , డాక్టర్ శేషగిరి, సీనియర్ పర్సనల్ అధికారులు వి. రామేశ్వర రావు, ఓంకారి బాపు, ఐఎన్టిటియూసి వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణం రాజు , ఏఐటియూసి నాయకులు కోడిరేకుల శ్రీను , వివిధ గనుల సంబంధిత సిబ్బంది, గైర్హాజరు అయిన ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# 5 లక్షలు రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిథి మునిర్.లంకపల్లి గ్రామానికి చెందిన బోగి శేషాద్రి ఇటీవల పొలాల్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించగా వారి తల్లి, తండ్రులు బోగి వెంకటేశ్వర్లు, లీలావతి కి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి చొరవ తో విద్యుత్ శాఖ వారి సహకారంతో 5 లక్షల రూపాయల చెక్కును లంకపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ద్వారా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేసినారు.

# ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై బి సంక్షేమ హాస్టల్ సంరక్షణకై సైకిల్ యాత్రను జయప్రదం చేయండి......ఎస్ఎఫ్ఐ




సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 22:భువనగిరి జిల్లా కేంద్రంలోని ఈనెల 23 నుండి 28 వరకు ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణపై సంక్షేమ హాస్టల్ సంరక్షణ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం రోజున సమరభేరి సైకిల్ యాత్ర కరపత్రం జరిగింది..ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడియా రాజు మాట్లాడుతూ..ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై నిత్యం సమస్యల పోరాటాలు నిర్వహిస్తూ ఎన్ని అడ్డంకులు ఎదురైన నిరవకొండ ముందుకు సాగుతుంది విద్య అందరికీ అందుబాటులో రావాలని చదువుతున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశము కల్పించాలని,ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటిస్తూ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తుంది.ఈ యాత్ర 17 మండలాలు 600 కిలోమీటర్లు ఆరు రోజుల పాటు సాగనుంది.ఈ యాత్ర ప్రారంభం భువనగిరిలో ప్రారంభించి చౌటుప్పల్లో ముగించుకోవడం జరుగుతుంది,యాత్రలో ముఖ్య డిమాండ్స్ కేజీ టు పీజీ ఉచిత విద్య అందరికీ అందించాలి విద్యా హక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి,గురుకులాల సంక్షేమ హాస్టళ్లకు సొంత భావన నిర్మించాలి,పెరుగుతున్న ధరలలో అనుగుణంగా మేస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి,పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలి,జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి,అదే విధంగా చౌటుప్పల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలు,మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి తదితరుల డిమాండ్లతో ఈ యాత్ర అనేది జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది.ఈ యాత్రను జయప్రదం చేయాల్సిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో పవన్ రాజు రమణ రాహుల్ వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# కలకత్తాలో వైద్య విద్యార్థిని డా" మౌమిత పై జరిగిన ఆత్యాచారం, హత్యను ఖండిస్తూ భారీ ర్యాలీ.

- భద్రాచలం పట్టణ కేంద్రం లో ప్రగతిశీల ప్రజాస్వామ్య.
- విద్యార్థి సంఘం పీ డి ఎస్ యు ప్రగతి శీల మహిళా సంఘం పీ ఓ డబ్ల్యూ అధ్వర్యంలో భారీ ప్రదర్శన, ర్యాలీ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 22,
జూనియర్ డాక్టర్ మౌమిత పై జరిగిన అత్యాచారం హత్యను ఖండిస్తూ భద్రాచలం పట్టణ కేంద్రంలో పి.డి.యస్.యు,పి.ఓ.డబ్ల్యు ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 500 పైగా విద్యార్థిని,విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యు డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మి, పి.డి.యస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రణయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.
జూనియర్ డాక్టర్ మౌమిత అత్యాచారం, హత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని, నిర్భయ,దిశ లాంటి చట్టాలు ఉన్నప్పటికీ నేడు దేశంలో మహిళలకు రక్షణ కరువైందని. మౌమిత పై అత్యాచారం, హత్య జరిగి 15 రోజులు గడిచినప్పటికీ బెంగాల్ ప్రభుత్వం అత్యాచారం,హత్యపై కనీస ప్రాథమిక నివేదిక కూడా ఇవ్వలేదని. అత్యాచారం జరిగిందని పోస్టుమార్టం రిపోర్ట్ లో డాక్టర్లు స్పష్టం చేసిన అక్కడి పోలీస్ అధికారులు ఆత్మహత్యగా సృష్టించే ప్రయత్నం చేశారని ప్రజలను రక్షించవలసిన రక్షక బటులే అబద్ధపు మాటలు చెప్పి అత్యాచార, హత్య ఘటనను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా రోజూ రోజుకు మహిళలపై అత్యాచారాలు,హత్యలు జరుగుతూనే ఉన్నాయి అని, మహిళలు సాధికారతే మా లక్ష్యం అని చెప్పే ప్రభుత్వాలు మహిళలపై అత్యాచారాలు,హత్యలు జరుగుతుంటే చోద్యం చూస్తున్నారాని వారు వాపోయారు. ఇప్పటికైనా బెంగాల్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అత్యాచార ఘటనపై స్పందించాలని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, దోషులు ఎవరైనా వారిని కఠినంగా శిక్షించాలని. ఇప్పటికైనా మహిళలపై అత్యాచారాలు,హత్యలు పునరావృతం కాకూడదని మహిళల రక్షణ చట్టాలను పకడ్బందీగా ప్రభుత్వాలు అమలు చేయాలని, వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్ర్యమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు రవి, పీ ఓ డబ్ల్యూ డివిజన్ అధ్యక్షులు కోడిమి రాధ నాయకులు సోడే అచ్చమ్మ,కృపారాణి, వెంకట రమణ. పిడిఎస్ యు జిల్లా నాయకులు వర్షా,నాయకులు కళ్యాణి,నరేష్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వైరలో (సీఎం సహాయనిధి) ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,

- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గార్ల చేతుల మీదగా చెక్కుల పంపిణీ



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులైన వారికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గార్ల చేతుల మీదుగా చెక్కులు ఇవ్వడం జరిగింది..

ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ

ఈరోజు వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాందాస్ నాయక్ తో కలిసి నిరుపేదలైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వారికి చెక్కులు అందించడం జరిగింది. అదేవిధంగా వైరా నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని గ్రామాలలో వైరా మున్సిపాలిటీ పరిధిలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలు నా దృష్టికి తీసుకొస్తే అభివృద్ధి చేయటానికి నా వంతుగా నేను కృషి చేస్తానని ఇక్కడ ఈ నియోజకవర్గంలో కష్టపడి పని చేయడానికి మంచి ఎమ్మెల్యే అని మీరు ఎన్నుకున్నారు కాబట్టి మీ సమస్యలను మీ గ్రామ అభివృద్ధిని మన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకురండి వాటి పరిష్కారానికి నేను కృషి చేస్తానని అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడూ నేను మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇస్తున్నాను....

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ....

వైరా నియోజకవర్గంలో ఉన్న నిరుపేదలైన వారు ఆరోగ్యా అవసరాలకు వివిధ ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోరుతూ మా ద్వారా ముఖ్యమంత్రి గారికి అర్జెంటు పెట్టుకుంటే ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని వారికి సీఎం సహాయ నిధి కింద కొంత అమౌంట్ ని చెక్కుల ద్వారా అందించటం జరుగుతుంది ఈ యొక్క లబ్ధిదారులైన నిరుపేద లకు సహాయం చేయుటకు ఈ ప్రభుత్వం ఎల్లవేళలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువస్తుందని ఇది ప్రజల ప్రభుత్వాన్ని ప్రజాపాలనను అందించటమే మా లక్ష్యం అని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడినారు....

ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు సీఎం సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.....

## ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఐడి కార్డులు ఆవిష్కరణ



సికె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఐడి కార్డులను డిఎమ్ అండ్ హెచ్ ఓ (%ఐవీడనూ%) వరికుంట సుబ్బారావు మరియు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి లు ఆవిష్కరించారు . ఈ ఐడి కార్డును కలిగి ఉండటం వల్ల మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నుండి సపోర్ట్ మరియు గుర్తింపు లభిస్తుందని సూచించారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ట మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుండెపోగు నరేష్ ,వైస్ ప్రెసిడెంట్ ఎం.వినయ్ కుమార్ , సెక్రటరీ రాయండ్ల క్రాంతికుమార్ , ఎండీ సల్మాన్ , జి.కళ్యాణ్ , జి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు .

# రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి.

**తహశీల్దార్ వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు.**




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 22,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం ఎమ్మార్వో ఆఫీస్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ అడ్డగోలు ఆంక్షలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ రణం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు జూలూరుపాడు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద “బీఆర్ఎస్ రైతు ధర్నా” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ రైతు రుణమాఫీ ఒక పెద్ద మోసం. కాంగ్రెస్ పూర్తి చేశామని చెప్పుకుంటున్న 2 లక్షల రుణమాఫీ పూర్తిగా బోగస్. మేనిఫెస్టోలో మాట ఇచ్చి చేసిన అతి పెద్ద మోసం. దారుణమైన దగా..! ఒకమాయ. కాంగ్రెస్ ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తానని చెప్పింది 40 వేల కోట్లు, ఎస్ఎల్బీసీలో చెప్పింది 49 వేల 500 కోట్లు, కేబినెట్ లో చెప్పింది 31 వేల కోట్లు, బడ్జెట్ లో చెప్పింది 26 వేల కోట్లు, మొన్న ప్రకటించింది మాత్రం 17,900 కోట్లు.కానీ ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు, కానీ ముందు చెప్పిన రైతుల లెక్క 47 లక్షలు అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించి నట్టుగా చేసిన రుణమాఫీ 17,934 కోట్లు, లబ్ది చేకూరింది కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే. బీఆర్ఎస్ మొదటిసారి చేసిన లక్ష రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు..17 వేల కోట్లమాఫీ జరిగింది.అప్పుడు లక్ష వరకు రుణమాఫీ చేస్తేనే 17వేల కోట్లు అయినప్పుడు ఇప్పుడు 2 లక్షలమాఫీకి 18వేల కోట్లుమాత్రమేనా? ఈ ఒక్కమాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి.రైతు రుణమాఫీ, రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు రైతుల నేరుగా రైతు ఖాతాల్లోకి వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఏక కాలంలో రుణమాఫీ అని మొత్తం మూడు విడతల్లో మమ అనిపించారు. మళ్ళీ దీనికి అడ్డమైన షరతులు, ఆంక్షలు. రేషన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్కమ్ టాక్స్, పాస్ బుక్ లో పేర్లు లేవంటూ కుంటి సాకులతో రైతులను మోసం చేస్తున్నారు. కొర్రీలు..కోతలు పెట్టి అన్నదాతలను నిండాముంచారు. అర్హులైన రైతుల్లో పావుశాతం మందికి కూడా మాఫీ కాలేదు..! 75 శాతం మందికి ఎగ్గొట్టి%ౌ% అరకొరగా చేసిన రుణమాఫీని గొప్పగా చెప్పు కోవడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. సవాలక్ష కొర్రీలు.. దిక్కుమాలిన ఆంక్షలతో లక్షలాది మంది రైతులకు తీరని అన్యాయం చేసిండు సీఎం రేవంత్.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు అందోళలు, నిరసనలు మొదలు పెట్టారు. బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగి తిరిగి రైతులు మొర పెట్టుకుంటున్నా పట్టించుకునే నాథుడు లేడు. డెడ్ లైన్లు, అడ్డగోలు మాటలతో రుణమాఫీ ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.ఎన్నికల హామీల్లో భాగంగా డిసెంబర్ 9 తేదీన. ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తాం. రేపే బ్యాంకులకు ఉరికురికి లోన్ తెచ్చుకోండని చెప్పి ఇప్పుడు కేవలం 17,934 కోట్లు రూపాయలు. 22 లక్షల 37వేల 848 మంది రైతులకు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారు.లక్షలాది మంది రైతులు ఆందోళనలో ఉంటే. కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకుంటుంది. రైతు భరోసాను ఎగగొట్టి రైతు రుణమాఫీ పేరిట చేసిన డ్రామా ఫెయిలైపోయింది. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్న తిరగబడటానికి సిద్ధంగా ఉన్నాడు. రేపటి నుంచి కాంగ్రెసోళ్లు ఊళ్లల్లో తిరగలేని పరిస్థితి ఉంటది.

రుణమాఫీ మొత్తం అయ్యిందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఓ వైపు ప్రగల్భాలు పలుకుతుంటే%ౌ% మరోవైపు మంత్రులు మాత్రం రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాలేదంటున్నారు. ఇంకా కొనసాగుతుందని చెబుతున్నారు.మొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల 2 లక్షల రుణం మాఫీ అయ్యిందని అన్నారు. సాంకేతిక కారణాలతో పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఇంకో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రూ. 12 వేల కోట్లు ఇంకా రైతుల ఖాతాలో వేయాల్సి ఉందని అంటాడు. ఇక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రైతుల ఖాతాల్లో రూ. 7500 కోట్లు మాత్రమే జమ అయ్యిందంటారు. ప్రభుత్వం చెప్పిన లెక్కల్లోనే ఇంత తేడా ఉంది అంటేఅసలు ఈ ప్రభుత్వానికి ఎంత రుణమాఫీ అయ్యిందో తెలుసాలేదా ఏదీ నిజం ఎవరినీ నమ్మాలి అందుకే లక్షలాది మంది రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ రూ. 2 లక్షలు రుణమాఫీ అయ్యేదాక ఆగేది లేదు, కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం.మాజీ జడ్పిటిసి భూక్యా కళావతి, మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు సొసైటీ డైరెక్టర్ భూక్యా జోహార్ లాల్, లకావత్ హేమ్లు, జెఎన్టియుహెచ్ రాష్ట్ర అధ్యక్షులు మందా రంజిత్, భూక్యా సేవా, బానోత్ చిన్న, గుమ్మడి వెంకటేశ్వర్లు, లాకావత్ చిన్న, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మహేష్, లవకుమార్, అశోక్ మరియు రైతులు తదితరులు నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు పాల్గొన్నారు

# కండీషన్స్ లేని 'మాఫీ' కావాలి..

**- తెల్లరేషన్‌కార్డు నిబంధన ఎత్తివేయాలి...**
**- రూ.2లక్షల పైనున్న మొత్తం చెల్లించకుండానే వర్తింపజేయాలి..**
**- రైతులకు ఎవరి రాజీనామాలతో పనిలేదు...**
**- పొలిటికల్ మైలేజీ కోసం అధికార, ప్రధాన ప్రతిపక్షాల యత్నాలు**
**- 27న రైతుసంఘాల ధర్నాకు సీపీఐ(ఎం) మద్దతు**
**- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : రైతు రుణమాఫీ రాజకీయ రంగు పులుముకుందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావు మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లుగా మారిందన్నారు. రైతులకు ఎవరి రాజీనామాలతో అవసరం లేదన్నారు..ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేస్తే చాలన్నారు. తెల్లరేషన్‌కార్డు నిబంధన ఎత్తివేయాలని, రూ.2 లక్షల పైనున్న మొత్తాన్ని చెల్లించకుండానే మాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై ఈనెల 27న రైతుసంఘాలు కలెక్టరేట్ల ఎదుట నిర్వహించే ధర్నాకు సీపీఐ(ఎం) మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. పొలిటికల్ మైలేజ్ కోసం అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ అయినట్లు ప్రకటించి సీఎం పచ్చి అబద్ధాలు ఆడారన్నారు. దీనికి ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటనలే నిదర్శనమన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చారు..పార్లమెంట్ ఎన్నికలప్పుడు సీఎం ఏ జిల్లాకు పోతే అక్కడి దేవుళ్ల సాక్షిగా ప్రమాణం చేశారని గుర్తు చేశారు. చాలెంజ్‌లు పూర్తయ్యాయి తప్ప రుణమాఫీ కాలేదని విమర్శించారు. ఆగస్టు 15 నాటికి మాఫీ పూర్తి చేస్తామని ప్రకటించిన మాట నిలబెట్టుకున్నట్లు చూపేందు కోసం మూడు విడతలుగా కొద్దిమందికే రూ.2లక్షల రుణమాఫీ చేశారని తెలిపారు. పొంతనలేని ప్రకటనలు...

రూ.31 కోట్ల రుణాల మాఫీకి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఇప్పటి వరకు రూ.22వేల కోట్లు మాఫీ అయినట్లు సీఎం అబద్ధపు ప్రకటన చేశారని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి ఇప్పటి వరకు రూ.7,500 కోట్లు మాత్రమే జమైనట్లు ప్రకటన చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్ఎల్బీసీ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 45 లక్షల మంది రైతులున్నారని, వీరికి రూ.49వేల కోట్లు మాఫీ చేయాలని తెలిపారు. కానీ ప్రభుత్వం రూ.31వేల కోట్లు మాత్రమే తేల్చిందన్నారు. కానీ అది కూడా పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రంలోని 40 బ్యాంకుల్లో 5,742 బ్రాంచీల్లో 41,78,892 మంది రైతులు అప్పులు తీసుకున్నారని తెలిపారు. మాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడానికి ప్రభుత్వం 31 రకాల సమస్యలు అడ్డువచ్చినట్లు సాకు చెబుతోందన్నారు. వీటిలో ప్రధాన సమస్య తెల్ల రేషన్‌కార్డని అన్నారు. రేషన్‌కార్డు ప్రామాణికం కాదని సీఎం, మంత్రులంటున్నారే తప్ప మార్గదర్శకాల్లో మాత్రం దానినే ప్రాతిపదికగా తీసుకున్నారని తెలిపారు. రుణమాఫీ మార్గదర్శకాల్లో తెల్లరేషన్‌కార్డు అనే నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సుమారు 15 ఏళ్లుగా రేషన్‌కార్డులు ఇవ్వలేదన్నారు. రూ.2లక్షల పైనున్నా మాఫీ చేయాలి...

రూ.2లక్షలకు పైనున్నా అంత వరకు మాఫీ చేస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఆ పైనున్న డబ్బులు కట్టమని ఒత్తిడి చేస్తోందన్నారు. కాబట్టి రూ.2 లక్షల పైనున్న నగదును చెల్లించమనే కండీషన్ కూడా ఎత్తివేయాలని కోరారు. ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా నిజాయితీగా మాఫీ చేయాలన్నారు.

%+% 40% మందికే రుణమాఫీ

రాష్ట్రవ్యాప్తంగా 40% మందికే రుణమాఫీ చేశారన్నారు. ఖమ్మం జిల్లాలో కేవలం 30% మందికే మాఫీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 3.71 లక్షల మంది అర్హుల్కెన రైతులుంటే 1.15 లక్షల మందికే రుణమాఫీ చేశారన్నారు. రాష్ట్రంలో 72 లక్షల మంది రైతులుంటే వివిధ కారణాలతో కేవలం 42 లక్షల మందికే రుణాలు అందుతున్నాయన్నారు.గత ప్రభుత్వ మాఫీలు వడ్డీకే సరి..

గత ప్రభుత్వం రెండు విడతలుగా రూ.35,240 కోట్ల రుణమాఫీ చేసినా దానిలో రూ.21,800 కోట్లు వడ్డీల కిందనే జమ చేసినట్లు నున్నా వివరించారు. ప్రభుత్వం ఆలస్యంగా నిధులు జమ చేయడం వల్ల రైతులు లబ్ధి పొందలేకపోతున్నారన్నారు. కాబట్టి షరతులు లేకుండా..ఆలస్యం కాకుండా రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. 27న కలెక్టరేట్ల ఎదుట రైతుసంఘాలు నిర్వహించే ధర్నాకు సీపీఐ(ఎం) కూడా మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, వై.విక్రమ్ పాల్గన్నారు.

# ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు ప్రవేశాలపై అవగాహన సదస్సు






ఖమ్మం, ఆగస్టు 22: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కృషితో సిద్ధించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు ప్రవేశాల కోసం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్, జాయింట్ డైరెక్టర్, హైదరాబాద్ బి. ఇందుమతి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో డిప్లొమా చేస్తే కలిగి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయన్నారు. అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 60 సీట్లను వినియోగించుకోవాలన్నారు. అడ్మిషన్ల కోసం %అంఫ్ట్.వశ్రీఖఅస్త్రుఖు.స్రశీజ.అఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి సమాచారము కోసం సహాయ సంచాలకులు, చేనేత జౌళీశాఖ, హనుమకొండ కార్యాలయములో సంప్రదించాలని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమములో ఏడి, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ యం. విజయలక్ష్మి, తెలంగాణ పద్మశాలీ అధ్యక్షులు కమర్తపు మురళి, బిజ్జ వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లాలోని సహకార సంఘాల అధ్యక్షులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో 'పొదెం'కు అపూర్వ స్వాగతం...!



- మహిళలు మంగళహారతులు.
- భద్రాచలం పట్టణంలో భారీ ర్యాలీ.
- పొదెంకు ఘనంగా పౌర సన్మానం.
-కాంగ్రెస్ జెండానే పొదెం ఎజెండా : వక్తలు.
- కార్యకర్తల రుణం తీర్చుకుంటా : పొదెం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 22,**తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతల స్వీకరించి తొలిసారిగా భద్రాచలం వచ్చిన ఏఐసీసీ సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకి కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం పలికాయి.

తొలుత బ్రిడ్జి సెంటర్ కు చేరుకున్న పొదెంకు మంగళ హారతులు పట్టి ఘనంగా స్వాగతించారు.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల భారీ జన సందోహం నడుమ పొదెంను ఓపెన్ టాప్ జీపు పై ఊరేగింపుగా బ్రిడ్జి సెంటర్, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్డు మీదుగా కేకే ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు కాల్చి నాయకులు, కార్యకర్తలు, తమ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేకే ఫంక్షన్ హాల్లో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన పౌర సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణానికి చెందిన ప్రముఖులు 'పొదెం'ను ఘనంగా సన్మానించారు.

**కార్యకర్తల రుణం తీర్చుకుంటా : పొదెం వీరయ్య**

సభను ఉద్దేశించి సన్మాన గ్రహీత, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ...పెద్ద ఎత్తున పౌర సన్మానంకు తరలివచ్చి,నా పై అభిమానంతో ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల రుణం తీర్చుకుంటానని అందరినీ కంటికి రెప్పలా కాపాడుతానన్నారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు.

**వీరన్న అభినందనీయుడు : డాక్టర్ తెల్లం, శాసనసభ్యులు, భద్రాచలం**

తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్యకి ప్రస్తుత భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందనలు తెలిపారు. తామిద్దరం సమన్వయంతో పనిచేసి భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని వెల్లడించారు

**పొదెంది కాంగ్రెస్ లో పెద్ద చరిత్ర : శ్రీరామచంద్ర నాయక్, వైరా శాసనసభ్యులు**

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పొదెం వీరయ్య ది కాంగ్రెస్ పార్టీలో పెద్ద చరిత్ర అని వైరా శాసనసభ్యులు రామ చంద్రనాయక్ వెల్లడించారు. విలువలతో కూడిన ప్రయాణం పొదెంకే దక్కిందన్నారు. భద్రాచలం ప్రాంత ప్రజలు ఎంతో అదృష్టవంతులని కాంగ్రెస్ దిగ్గజాలు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ తదితరులు ప్రాంతంలో సంచరించిన విషయాన్ని గుర్తు చేశారు. పొదెం, డాక్టర్ తెల్లంలకు ఇద్దరికీ కూడా, ప్రభుత్వ పెద్దలతో మంచి సంబంధాలు ఉన్నాయని ఈ ప్రాంత అభివృద్ధి సమన్వయంతో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిడిపి నాయకులు, పట్టణ ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, గిరిజన,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు


# యాదగిరిగుట్ట కొండపైకి బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి,ఎమ్మెల్యేలు

**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆగస్టు 22 సీకే న్యూస్:** కొండపైకి వచ్చి పాప పరిహార సంకల్పం చేయడంతో వారు చేసిన పూజలను ప్రక్షాళన చేయాలనే ఆలోచనలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య కొండపైన పూర్తిగా మాడవీధుల్లో పరిసర ప్రాంతాల్లో నీళ్లు చల్లి శుద్ధి చేశారు.అనంతరం కొండకింద మెట్లమార్గం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఎలక్షన్స్ లో మాట ఇచ్చిన ప్రకారం 2లక్షల ఋణమాఫీ చేసాం,ఇప్పటికి 34లక్షల మంది రైతులకు రుణమాఫీ డబ్బులు రైతుల బ్యాంక్ అకౌంట్లో జమచేయడం జరిగిందన్నారు.డ్రామారావు చేసే పనులు చెప్పే మాటలు అన్ని బూటకపు మాటలని,చేసే పనులు మొత్తం ధమాక్ లేకుండా చేస్తాడని అన్నారు.అలాగే మేము చెప్పిన ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు అయిన 10నెలల్లోనే రైతులకు రుణమాఫీ చేసాం,2రోజుల్లోనే మహిళలకు ఉచితబస్సు సౌకర్యం,అర్హులకు ఉచిత విద్యుత్ ఏర్పాటు చేశామని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 3ఎకరాల భూమి ఏది,దళితుడు సీఎం అయ్యాడా,నువ్వు పెట్రోల్ పోసుకుని అగ్గిపెట్టే లేదని హేళనగా నిరసన చేశావు అందుకే నిన్ను రాష్ట్ర ప్రజలు డ్రామారావు అని అంటున్నారని అన్నారు.ఆరోజు మీ మామ కేసీఆర్ దళితున్ని సీఎం చేస్తా లేదంటే తల నరుక్కుంటా అన్నాడు మరి దళితున్ని సీఎం చేశాడా మీ మామ అప్పుడే ఒక కత్తి ఇచ్చి తల నరుక్కోమంటే అయిపోయేది,ఆ తల భువనగిరి గుట్టకు వేలాడ దీస్తే ఇప్పుడు నువ్వు అడిగే ప్రశ్నకు అర్థం ఉండేది డ్రామారావు.మీరు 10సంవత్సరాలు పరిపాలించారు,ఎన్నిహామీలు



నెరవేర్చారు,మీరు చేసిన ప్రతీ అభివృద్ధి కార్యక్రమాలలో 50శాతం మీ అకౌంట్లో మిగతా 50శాతం అభివృద్ధి కార్యక్రమాలు చేశారు.అన్ని నిధులు దోచుకున్నారని ఆరోపించారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

# నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలు ఇవ్వాలి





● జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రెవిన్యూ అధికారులు, న్యాయవాదులు, నిపుణులతో నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదాపై వర్క్ షాప్ నిర్వహించారు.

నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదా బిల్లు లో పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశ్యాన్ని జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన రెవెన్యూ చట్టం- 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో ప్రజలను విస్తృతంగా భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు, గురువారం వర్క్ షాప్ నిర్వహించినట్లు ఆయన అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లుపై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు (రిటైర్డ్%ఊ% సర్వీస్) తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు. నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే వెంటనే రాతపూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సీసీఎల్ఏ కు సమర్పిస్తామని కలెక్టర్ అన్నారు.

వర్క్ షాప్ లో పాల్గొన్న రెవెన్యూ ఉద్యోగులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు తమ సూచనలు సలహాలు తెలిపారు. గ్రామంలోని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాదా బైనమా భూముల రిజిస్ట్రేషన్ రుసుం వసూలు చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఆర్డిఓ స్థాయిలో ఉండాలని వారు అన్నారు. సమగ్ర భూ సర్వే చేపట్టాలని వారు కోరారు. భూ రిజిస్ట్రేషన్ మార్పులు, సంబంధిత గ్రామంలో ప్రచారం చేయాలని వారు తెలిపారు. వారసత్వ ముటేషన్లు ఉచితంగా చేయాలని, రెవిన్యూ రికార్డులు రెవెన్యూ గ్రామాల వారిగా కాకుండా, గ్రామాల వారిగా చేపట్టాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులన్నిటిని పరిష్కరించాలని వారు తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని తహసిల్దార్లు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీసీసీ పదో వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం సంతోషకరం..




● క్రైస్తవుల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో చర్చిస్తా..
● తాళ్లపెంటలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..

**తల్లాడ ఆగస్టు 22 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ పదో వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం సంతోషకరమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం ఖమ్మంజిల్లా పెనుబల్లి మండలంలోని తాళ్లపెంట గ్రామంలో టీసిసి పదవ వార్షికోత్సవాన్ని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం. డేవిడ్ సుదర్శనం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్టర్ల సమస్యల పరిష్కారానికి తాను అసెంబ్లీలో చర్చించి మాట్లాడతానని తెలిపారు. ప్రభుత్వం నుండి రావలసిన సౌకర్యాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. తొలుత ఎమ్మెల్యేకు పాస్టర్ల సమస్యలు పరిష్కరించాలని సుదర్శనం ఆమెకు క్షుణ్ణంగా వివరించారు. స్మశాన వాటికలు, కళ్యాణ మండపాలు తదితర సౌకర్యాలతో పాటు క్రిస్టియన్లపై దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అనంతరం టిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆయన కుమారుడు ఎం. కిరణ్ కుమార్ ని ఎన్నుకున్నారు. అదేవిధంగా పలువురు రాష్ట్ర, జిల్లా, మండల కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ దేవ మందిరం, నాలుగు జిల్లాల నుండి వచ్చిన పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట కొండపై బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.**



ఆలయ నియమ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయపరమైన శుద్ధి కార్యక్రమం చేపట్టిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ బందారపు బిక్షపతి మరియు నాయకులు ఎరుకల హేమేందర్ గౌడ్, గౌలికర్ రాజేష్, కాటబత్తిని ఆంజనేయులు, దుంభాల వెంకటరెడ్డి, గుండు నరసింహ లపై దేవాదాయ ధర్మాదాయ శాఖ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేయాలని నల్లగొండ డీసీసీబీ మాజీ చైర్మన్ డిమాండ్ చేశారు. గురువారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీస్ ఆఫీసర్ గారికి ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి ఆగస్టు 15 తారీకు వరకు పూర్తి స్థాయిలో రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేస్తానని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పై ఒట్టు వేసినందుకు, పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయనందుకు తప్పుడు వాగ్దానాలను మన్నించాలని స్వామివారిని వేడుకోని సంకల్పించారు. చేసినందుకు ఆయనపై ఈవో ఫిర్యాదు చేయగా యాదగిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసినట్టు గుర్తు చేశారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు ఆలయ శుద్ధి కార్యక్రమం పేరిట ప్రభుత్వ విప్ ఐలయ్య తన అనుచరులతో శుద్ధి కార్యక్రమం చేపట్టడం కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధన విరుద్ధమైననిన్నారు. వెంటనే హరీష్ రావు పై పెట్టిన కేసులను బీర్ల ఐలయ్య అతని అనుచరుల పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ దేవస్థానం ఉత్తర మాడవీధుల్లో తడిబట్ట స్నానం చేసి దేవునిపై ప్రమాణం చేస్తే మా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. అలాంటిది ప్రజల బాగోవును కోరుతూ హరీష్ రావు చేసిన సంకల్పంలో తప్పు పట్టడం కాంగ్రెస్ పార్టీకి సరైన పద్ధతి కాదన్నారు.

# రైతు గర్జనకి మద్దతుగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**సికె న్యూస్ ప్రతినిధి:**మహబూబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలోని రైతులు తమకు రుణమాఫీ కాలేదని నేడు చేపట్టిన ధర్నాకి మద్దతుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ ఎగ్గొట్టి రైతులతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. మొదటగా రైతు రుణమాఫీకి 49,500 కోట్లు అవసరం అని చెప్పి, మళ్లీ మాట మార్చి కేబినెట్లో 31 వేల కోట్లు సరిపోతాయని చెప్పి, మళ్లీ మాట మార్చి బడ్జెట్లో కేటాయించింది కేవలం 26 వేల కోట్లు మాత్రమే ఇందులో కూడా మూడు విడతల వారీగా చివరగా చేసిన రుణమాఫీ కేవలం 17 వేల కోట్లు మాత్రమే ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాట మార్చి రైతులను మోసం చేస్తుందని అన్నారు. రుణమాఫీ మీద సరైన అవగాహన లేని ఈ మంత్రులు తలో మాట మాట్లాడుతున్నారు, నిన్నటికి నిన్న ఆర్థిక శాఖ మంత్రి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు 7000 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని ఇంకా పదివేల కోట్లు జరగాల్సింది ఉందని అనడం హాస్యాస్పదంగా ఉంది

రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు తాము తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఆరు కాలం కష్టపడి పండించిన రైతుకు ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతుల పట్ల చిన్నచూపు చూస్తూనే ఉంది, పాలకుర్తి నియోజకవర్గం లో కనీసం పంట పండించుకునేందుకు రైతులకు సాగునీరు కూడా అందియ లేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది, వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీ చేసి అలాగే రైతులకు సాగునీరు అంది ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

కనీసం 40 శాతం కూడా రుణమాఫీ కాకముందే రుణమాఫీ అయిపోయిందని సంబరాలు చేసుకోవడం చూస్తుంటే ఈ ప్రభుత్వం రైతుల పట్ల ఎంత దూర్మార్గ ధోరణిలో ఉందొ తెలుస్తుంది,

రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ కావాల్సిన రైతులు 47 లక్షల మంది ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి రుణమాఫీ అయిపోయింది అని చెప్పటం హాస్యాస్పద్ధంగ ఉంది,

రైతు రుణమాఫీకి ఈ ప్రభుత్వం చేసింది గోరంతా అయితే ప్రకటనలకు ఖర్చు చేసింది కొండంత.

ఈ ధర్నాలో పాల్గొన్న రైతులతో పాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్థానికంగా ఉన్న బ్యాంకులోకి వెళ్లి అక్కడ అధికారులను రైతు రుణమాఫీ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ బ్యాంకులో కూడా 40 శాతానికి మించి రైతులకు రుణమాఫీ కాలేదు. పైగా ఈ ప్రభుత్వం డబ్బులు అన్ని బ్యాంకు ఖాతాలో పడి ఉన్నాయని చెప్పడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం.

ప్రతీ ఒక్కరైతుకి న్యాయం అయ్యో వరకు ఈ పోరాటం ఆగదు అని ప్రతీ ఒక్కరైతుకి రుణమాఫీ చెయ్యాలని ఈ సందర్బంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# ఇక భారత్ లో యుసీసీ....

యుసిసి అన్ని వర్గాలకు మేలు మాత్రమే కాకుండా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విజన్ అయిన 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'కు అనుగుణంగా ఉంటుందని.. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' ఆలోచనాతీరుతో నడుస్తుందని బీజేపీ వర్గాలు చెబుతూ వస్తున్నాయి. అయితే, యూసీసీలోని ప్రతిపాదనల్లో బహుభార్యత్వం, బాల్య వివాహాలపై పూర్తి నిషేధం, అన్ని మతాలలోని బాలికలకు ప్రామాణికమైన వివాహ వయస్సు, విడాకుల కోసం ఎవ్వరికైనా ఒకే ప్రక్రియ ఉన్నాయనీ.. లింగ సమానత్వం, సామాజిక ఐక్యతను పెంపొందించే లక్ష్యంతోనే ఈ చట్టాన్ని తీసుకువస్తున్నట్లు ఆ పార్టీ నేతలు వాదిస్తున్నారు. ఈ యూసీసీ ముసాయిదా పౌర జీవితంలోని వివిధ కోణాలకు ఆపాదించబడుతుంది. వారసత్వ హక్కులు, తప్పనిసరి వివాహ నమోదు, బాలికలకు పెరిగిన వివాహ వయస్సు, వివాహానికి ముందు వారి విద్యాభ్యాసాన్ని సులభతరం చేయడం వంటి సిఫార్సులు ఉన్నాయి. అదనంగా, తమ వివాహాలను నమోదు చేసుకోని జంటలు ప్రభుత్వ సౌకర్యాలకు అనర్హులవుతారు. కనుక ఇది చట్టపరమైన డాక్యుమెంటేషన్‌ను తప్పనిసరి చేసే చట్టంగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అయితే, ఈ ప్రతిపాదిత యూసీసీ చట్టం.. ముస్లిం మహిళలతో సహా ప్రతి ఒక్కరికీ దత్తత హక్కులను మంజూరు చేస్తోందని అంటున్నారు. అయితే, ఇది హలాలా, ఇద్దత్ వంటి.. విడాకులు తీసుకున్నా? భర్త మరణించిన తర్వాత స్త్రీ తప్పనిసరిగా పాటించాల్సిన ఇస్లామిక్ పద్ధతులను తొలగిస్తోంది. అలాగే, లివ్-ఇన్ రిలేషన్స్ డిక్లరేషన్‌లో ఉన్న సహజీవనాన్ని ప్రోత్సహించడం, సులభమైన దత్తత ప్రక్రియల వంటి పద్ధతులను నిషేధిస్తుంది. ప్రతిపాదిత యూసీసీ అమల్లోకి వచ్చిన తర్వాత, ఇద్దరి మధ్య సహజీవనం అనేది చట్టం ప్రకారం నమోదు చేయాల్సి ఉంటుంది. అలాంటి సంబంధాలను నమోదు చేసుకోవడం వల్ల పురుషులు, మహిళలు ఇద్దరికీ ప్రయోజనం చేకూరుతుందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. దీనితో, మహిళలు నమోదు చేసే తప్పుడు కేసులు కూడా తగ్గుతాయనీ.. అలాంటి కేసుల్లో ఇప్పుడు చట్టపరమైన పవిత్రత ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇక యూసీసీ ఇతర ముఖ్య లక్షణాలను గమనిస్తే.. కుమారులు, కుమార్తెలకు సమాన ఆస్తి హక్కులు, చట్టబద్ధమైన, చట్టవిరుద్ధమైన పిల్లల మధ్య వ్యత్యాసాలను తొలగించడం.. దత్తత తీసుకున్న, బయోలాజికల్‌గా జన్మించిన పిల్లలకు సమాన హక్కులను అందిస్తుంది. ఒక వ్యక్తి మరణించిన సందర్భంలో, ప్రతిపాదిత జఅఅ ప్రకారం, జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రులకు సమానమైన ఆస్తి హక్కులు అందుతాయి. అటువంటి హక్కులను పరిమితం చేసిన గత చట్టాలు దీనితో రద్దుచేయబడతాయి. అయితే, ఉత్తరాఖండ్‌లో అమలు చేస్తున్న ముసాయిదాలో జనాభా నియంత్రణ చర్యలతో పాటు, ఉత్తరాఖండ్ జనాభాలో 3 శాతం ఉన్న షెడ్యూల్డ్ తెగలను మినహాయించారు. దీని ప్రకారం, ఇతర రాష్ట్రాల్లో కూడా యూసీసీని తీసుకువస్తే షెడ్యుల్ తెగలను మినహాయించి, ఇతర హిందూయేతర కమ్యూనిటీలకు వర్తించే విధంగా.. అంటే, ముఖ్యంగా.. అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ముస్లింలకు వర్తించే విధంగా దీన్ని అమలు చేయాల్సి ఉంటుంది. జఅఅని అమలు చేసిన మొదటి భారతీయ రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించినప్పటికీ, ఇంకొన్ని రాష్ట్రాలు కూడా దీనిని అమలు చేయాలనే ఉద్దేశాన్ని పలుమార్లు వ్యక్తం చేశారు. కర్నాటకలో 2023 ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ పార్టీ యూసీసీ అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా రాలేదు. ఇక, గతేడాది ఫిబ్రవరి 2024 నాటికి అస్సాంలో యూసీసీని అమలు చేస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ చెప్పారు. ట్రిపుల్ తలాక్ గురించి శర్మ మాట్లాడుతూ, "ఎవరూ ఒకరి కంటే ఎక్కువ మంది భార్యలను కలిగి ఉండటానికి అనుమతించబడరు. మన ముస్లిం మహిళల గొప్ప ప్రయోజనాల కోసం యూనిఫాం సివిల్ కోడ్‌ను అమలు చేయాలి" అని అన్నారు. అలాగే, జూన్ 2023లో, ప్రధాని మోడీ మహారాష్ట్రలో యూసీసీ అమలు చేస్తామని చెప్పారు. దీనిపై ఆ రాష్ట్రం తొమ్మిది మంది సభ్యుల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఇక, 2022లో, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, హర్యానా, గుజరాత్‌లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాలు కూడా యూసీసీ అమలు చేస్తామని చెప్పారు. అయితే, ఇంతవరకూ ఉత్తరాఖండ్ మినహా ఇతర రాష్ట్రాలు ఏవీ ప్రతిపాదనను ముందుకు కొనసాగించలేదు. అయితే, ఈ సమస్యకు మూలాలు బ్రిటీష్ వలస పాలనలోనే మొదలయ్యాయి. దీనికి హిందూ కోడ్ బిల్లు సాక్ష్యంగా నిలించింది ఒకవైపు పురుషాధిక్య సమాజం, మరోవైపు మత విశ్వాసాల మధ్య జీవిస్తున్న సమాజంలో చట్టం అమలు.. దాని లక్ష్యానికి తగ్గట్లు వ్యక్తులను, ముఖ్యంగా స్త్రీలకు రక్షణ కల్పించడం కష్టసాధ్యంతో కూడుకున్న పని. అంతకుమించి, ఈ చట్టం కుటుంబ సంబంధాల్లో మరిన్ని సమస్యలు తెచ్చే పెట్టే అవకాశం ఉందనే వాదనలూ లేకపోలేదు. చట్టం చుట్టూ.. ఏకరూపత, లింగ సమానత్వం, సాంఘిక ఏకీకరణ కనిపిస్తున్నప్పటికీ.. అదే సమయంలో మత స్వేచ్ఛ, వ్యక్తిగత హక్కుల గురించి ఆందోళనలను కూడా పెంచుతుంది. ఇక, భారతదేశంలో ఉన్న వ్యక్తిగత చట్టాలు, ప్రస్తుత మతపరమైన ఆచారాలు, సంప్రదాయాల ఆధారంగానే ఉన్నాయి. హిందూ వ్యక్తిగత చట్టాలనేవి పురాతన గ్రంథాలు, ఆచారాల నుండి ఉద్భవించాయి. హిందూ సమాజంలో వివాహం అనేది విడాకులు, వారసత్వం వంటి విషయాలను నియంత్రిస్తాయి. మరోవైపు, ముస్లిం పర్సనల్ లా బోర్డు, ముస్లింల వ్యక్తిగత విషయాలను పర్యవేక్షిస్తుంది. అలాగే, ఇతర మత సంఘాలు వారి స్వంత వ్యక్తిగత చట్టాలను కలిగి ఉంటాయి. అయితే, వీటన్నింటనీ నిషేధిస్తూ ఈ చట్టం రావడం వారి మనోభావాలను పూర్తిగా విస్మరించడమే అనే వాదనలు వస్తున్నాయి. యూనీఫాం సివిల్ కోడ్ అమలుకు ఉన్న సవాళ్లలో మత పెద్దలదే కీలక పాత్ర. వీరిలో కొందరు సామరస్యం, జాతీయ సమైక్యతల కోసం వాదిస్తుంటే.. మరికొందరు మత స్వేచ్ఛ, సాంస్కృతిక పద్ధతులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇవి మతాంతర వివాహాలు, సంబంధాలపై ప్రభావం చూపిస్తాయి. వివాహంలో స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది. విభిన్న మతపరమైన నేపథ్యాలకు చెందిన జంటలు ఎదుర్కొనే సంక్లిష్టతను తగ్గిస్తుంది. అదే సమయంలో కుల దురహంకార పరువు హత్యలను మరింత తీవ్రతరం చేసే అవకాశం కూడా ఉంటుందనే వాదనలు ఉన్నాయియూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించి వివిధ సంఘాలు భిన్నమైన అభిప్రాయాలు, ఆందోళనలను కలిగి ఉన్నాయి. కొందరు మెరుగైన సాంఘిక ఐక్యత ఉంటుందని చెబుతుంటే.. మరికొందరు సాంస్కృతిక గుర్తింపు కోల్పోవడం గురించి భయాందోళనలను వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య మోడీ ప్రతిపాదిస్తున్న ఈ సెక్యులర్ సివిల్ కోడ్ వ్యవహారంలో రాష్ట్రాలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయో చూడాల్సి ఉంది..


# కేన్సర్ కు ప్రధాన కారకాలు ఇవే.. జాగ్రత్త!

## స్థూలకాయం, కుటుంబ చరిత్ర, నిశ్చల జీవనంతో రిస్క్

## పొగాకు నమలడం, పొగతాగడం ప్రమాదకరం

## డీజిల్ వాహనాల వ్యర్థాలు, అనారోగ్యకర ఆహారం పట్ల జాగ్రత్త

సమాజాన్ని పట్టి పీడిస్తున్న జబ్బులలో కేన్సర్ అత్యంత కీలకమైనది. ప్రతి ఒక్కరూ దీని గురించి మెరుగైన అవగాహనతో ఉండడం వల్ల, దీని బారిన పడకుండా చూసుకోవచ్చు. అసలు ఇది ఎందుకు వస్తోంది? అనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ, పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. 2025 నాటికి భారత్ ను కేన్సర్ పట్టి పీడిస్తుందంటూ 2022లో బీఎంసీ కేన్సర్ లో ప్రచురితమైన ఓ అధ్యయనం హెచ్చరించింది. భారతీయులకు ప్రధానంగా ఐదు రకాల కేన్సర్లు ముప్పుగా పరిణమించాయి. లంగ్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఈసోఫాజియస్ కేన్సర్, ఓరల్ కేన్సర్, స్టొమక్ కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. వీటికి వైద్యులు చెబుతున్న కారణాలు ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.



### లంగ్ కేన్సర్

సిగరెట్ల అలవాటు లంగ్ (ఊపిరితిత్తులు) కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంటోంది. మరి సిగరెట్ తాగని వారిలోనూ ఇటీవలి కాలంలో ఈ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆస్బెస్టాస్, ఆర్సెనిక్, సిలికా, డీజిల్ వాహనాలు విడుదల చేసే పొగ లంగ్ కేన్సర్ కు కారణమవుతున్న ఇతర ముఖ్య కారకాలు. కనుక వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబంలో కేన్సర్ చరిత్ర ఉంటే, వారసులకు కూడా వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. మొత్తం కేన్సర్ కేసుల్లో లంగ్ కేన్సర్ కేసులు 6 శాతంగా ఉంటున్నాయి.

### బ్రెస్ట్ కేన్సర్

మన దేశంలో నమోదవుతున్న మొత్తం కేన్సర్ కేసుల్లో బ్రెస్ట్ కేన్సర్ కేసులు 13 శాతంగా ఉంటున్నాయి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన (పోస్ట్ మెనోపాజ్) మహిళల్లో దీని రిస్క్ ఎక్కువ. కానీ, యువతుల్లోనూ ఇది వెలుగు చూస్తోంది. వారసత్వంగా బీఆర్ సీఏ1, బీఆర్ సీఏ2 జీన్స్ మ్యుటేషన్ ఉన్న వారిలోనూ దీని రిస్క్ ఎక్కువ. అధిక బరువు, హార్మోన్ల రీప్లేస్ మెంట్ థెరపీ, శారీరకంగా కదలికల్లేని జీవనం దీనికి కారణమవుతున్నాయి.

### ఈసోఫాజియల్ కేన్సర్

అన్న వాహికకు వచ్చేది ఇది. పొగాకు నమిలే అలవాటు, పొగతాగడం వల్ల దీని రిస్క్ ఎక్కువ ఉంటుంది. అచలేసియా అనే మెడికల్ కండీషన్ వల్ల కూడా ఇది వస్తుంది. అచలేసియా అనేది అన్న వాహిక కండరాలకు సంబంధించి సమస్య. అన్నవాహికలో నరాలు దెబ్బతినడం వల్ల కూడా అచలేసియా వస్తుంది. అనారోగ్యకర ఆహార సేవనం, స్థూలకాయం, కొన్ని రకాల ఆహార కెమికల్స్ కూడా దీనికి కారణమవుతాయి.

### ఓరల్ కేన్సర్

గొంతులో వచ్చే కేన్సర్ కు ఎక్కువ శాతం పొగాకు నమిలే అలవాటే కారణంగా ఉంటోంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పీవీ) వల్ల కూడా ఓరల్ కేన్సర్ వస్తుందని ఇటీవలే అధ్యయనాలు గుర్తించారు. హెచ్ పీవీ అనేది స్త్రీలలో గర్భాశయ ముఖద్వార కేన్సర్ కు కారణమయ్యేది. నోటితో చేసే శృంగార పనులతో ఇది గొంతు కేన్సర్ కు దారితీస్తుంది. అల్ట్రావయలెట్ కిరణాలు, స్థూలకాయం వల్ల కూడా రావచ్చు.

### స్టొమక్ కేన్సర్

గ్యాస్ట్రో ఈసోఫాజియల్ రిఫ్లక్స్ అనే సమస్య స్టొమక్ కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంది.ం

హెలికో బ్యాక్టర్ పైలోరి (హెచ్ పైలోరి) అనే బ్యాక్టీరియాతో వచ్చే ఇన్ఫెక్షన్ కూడా దీనికి కారణమవుతుంది. పొట్టలో పాలిప్స్ ఉన్నా, అవి కేన్సర్ కు దారితీయవచ్చు. అన్ని కేన్సర్లలోనూ స్థూలకాయం, నిశ్చల జీవనం, కుటుంబ చరిత్ర ప్రధాన కారణాలుగా ఉంటున్నాయి.

# శరీరంలో అత్యంత ముఖ్యమైన జాయింట్ ఇది.. దీని పట్ల జాగ్రత్త

## జీవిత కాలంలో 80 శాతం బరువును మోసే మోకీలు

## వృద్ధాప్యంలో మోకీలు శస్త్రచికిత్స వద్దనుకుంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలి

## నడక, ఈత, సైక్లింగ్ వ్యాయామాలకు పరిమితం కావాలి

మన శరీర బరువును మోసే అత్యంత ముఖ్యమైన కీలు.. మోకీలు. 15-20 ఏళ్ల క్రితంతో పోలిస్తే నేడు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఎందుకని అని విశ్లేషిస్తే ఎన్నో విషయాలు బోధపడతాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ మోకీలు పట్ల అశ్రద్ధ పనికిరాదని, దీన్ని జాగ్రత్తగా చూసుకుంటే వృద్ధాప్యంలో శస్త్రచికిత్సల అవసరం ఏర్పడదని నిపుణులు సూచిస్తున్నారు.



మన రోజువారీ జీవితంలో నడకతోపాటు, బరువులు మోయడం, ప్రతి కదలికలోనూ మోకీలు సేవలు కీలకంగా పనిచేస్తుంటాయి. మన జీవిత కాలంలో 80 శాతం బరువును మోకీలే మోస్తుంటుంది. మెట్లు ఎక్కడం, నడవడమే కాదు.. వంగినప్పుడు, జంప్ చేసినప్పుడు, డ్యాన్స్ చేసినప్పుడు, బరువులు ఎత్తినప్పుడు మోకీలు సేవలు కీలకంగా మారతాయని డాక్టర్ శ్రీరామ్ నెనే తెలిపారు.

మోకీలు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని రకాల వ్యాయామాలు తప్పకుండా చేసుకోవాలి. ఈత కొట్టడం, నడవడం, సైకిల్ తొక్కడం ఇవన్నీ మేలు చేస్తాయి. ఫిజియోథెరపిస్ట్ ని ఒకసారి కలిస్తే నీ స్ట్రెంతెన్ ఎక్సర్ సైజ్ లను చేసి చూపిస్తారు. ఆ తర్వాత రోజువారీగా ఇంట్లోనే చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి యూట్యూబ్ లో వీడియోలు కూడా లభిస్తాయి.

బరువులు ఎత్తడం తదితర కఠిన వ్యాయామాలు చేయడానికి ముందు మోకాళ్ల గురించి ఒక్కసారి ఆలోచించాలి. ఒకేసారి అధిక బరువు వేయకుండా క్రమంగా పెంచుకుంటూ వెళ్లాలి. జాగింగ్, ఫుట్ బాల్ బాస్కెట్ బాల్ వంటి వాటికి దూరంగా ఉండాలి. వీటి కారణంగా మోకీలుకి గాయాలు అవుతాయి. బరువులు ఎత్తేటప్పుడు మోకాలికి బ్రేస్ వేసుకోవాలి.


ఇక మోకీలుపై అధిక బరువు పడకుండా ఉండాలంటే, శరీర బరువు పరిమితికి

మించి లేకుండా చూసుకోవాలి. సరైన పాదరక్షలు ధరించాలి. కనీసం గంటకు ఒకసారి అయినా లేచి రెండు నిమిషాలపాటు నడవాలి.

## శార్వరి అద్భుతమైన ఇన్‌స్టాగ్రామ్ స్నాప్‌లు



# స్టార్ హీరోయిన్ నెక్లెస్ ధర తెలిస్తే మైండ్ బ్లో



గ్లోబల్ స్టార్‌గా పాపులరైంది ప్రియాంక చోప్రా. అమెరికన్ గాయకుడు నిక్ జోనాస్‌ని పెళ్లాడాక అమెరికాలోనే నివాసం ఉంటోంది. ముంబైలో వ్యవహారాల్ని చక్కబెడుతూనే అమెరికాను హాలీవుడ్ ని విడిచిపెట్టడం లేదు. ఇటీవల అంబానీల ఈవెంట్ కోసం ముంబైలో అడుగుపెట్టిన ప్రియాంక చోప్రా, బాలీవుడ్ లో సొంత బ్యానర్ సినిమాలపైనా దృష్టి సారించింది. మరోవైపు ప్రియాంక చోప్రా వరుస ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. తాజాగా పీసీ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ యువతరంలో హాట్ టాపిక్ గా మారింది. ఈ ఫోటోషూట్ లో పీసీ మతి చెడేలా అందాలను ఆరబోసింది. డార్క్ బ్యాక్ గ్రౌండ్ తో ఫోటోషూట్ ఇది. నేపథ్యానికి తగ్గట్టుగానే పూర్తిగా బ్లాక్ షిమ్మరీ ఫ్రాక్ ని ధరించిన పీసీ ఎద అందాలు మతులు చెడగొడుతున్నాయి. ఈ సొగసును మించి అందరి కళ్లు వేరొక వస్తువుపైకి వెళుతున్నాయి. అది ప్రియాంక చోప్రా ధరించిన ఖరీదైన డైమండ్ నెక్లెస్.

ఈ వజ్రాల హారం ధర రూ. 358 కోట్లు అని తెలిస్తే ఎవరైనా షాక్ కి గురవ్వకుండా ఉండగలరా? ఇది పాపులర్ బ్రాండ్ కి చెందిన నెక్లెస్ అని తెలిసింది. బల్గారి బ్రాండ్ 140వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఒక ఈవెంట్‌లో ప్రియాంక చోప్రా ఇటీవల అద్భుతంగా కనిపించింది. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఒక విషయం పీసీ ధరించిన అద్భుతమైన నెక్లెస్. ఆ ఆభరణం ధర రూ. 358 కోట్లు. ఈ నెక్లెస్‌లో 140 వజ్రాలు ఉన్నాయి. అంటే బ్రాండ్ ఎన్నో వార్షికోత్సవంలోకి వెళితే అన్ని వజ్రాలతో ఈ నెక్లెస్ ని డిజైన్ చేస్తున్నారని సమాచారం. ఈ నెక్లెస్ బల్గారి అంతర్జాతీయ బ్రాండ్ కి చెందిన అత్యంత విలువైన సర్పెంటి నెక్లెస్‌లలో ఒకటి. ఈ కళాఖండాన్ని సిద్ధం చేయడానికి స్పష్టంగా 2800 గంటలు పట్టింది. కెరీర్ పరంగా చూస్తే.. ప్రియాంక చోప్రా హాలీవుడ్ లోను పాపులరైంది. బాలీవుడ్ , హాలీవుడ్ లో తనకు తెరుచుకునే అనేక తలుపులు ఉన్నాయని చెప్పడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది మహిళలకు ప్రియాంక చోప్రా మనో ధైర్యాన్ని ఇవ్వగలిగింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో పీసీ నటించిన షో సిటాడెల్ గత సంవత్సరం చాలా ఎక్కువగా చర్చనీయాంశమైంది. దాని భారతీయ వెర్షన్ త్వరలో %ఊు% లో ప్రసారం కానుంది. సమంత, వరుణ్ ధావన్ నటించగా దీనిని రాజ్ అండ్ డీకే తెరకెక్కించారు.

## స్టైలిష్ పింక్ దుస్తులతో అంజలి అభిమానుల ను ఆకట్టుకుంది



# సరిపోదా చారులత చాలా స్పెషల్...!



నాని హీరోగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రూపొందిన 'సరిపోదా శనివారం' ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. వీరిద్దరి కాంబోలో గతంలో వచ్చిన అంటే సుందరానికి సినిమా ఆశించిన స్థాయిలో అలరించలేదు. ఆ సినిమాకి జరిగిన తప్పిదాలను సరిదిద్దుకుంటూ ప్రేక్షకులు తమ కాంబో నుంచి ఎలాంటి సినిమాను ఆశిస్తున్నారో అలాంటి సినిమాను తీసుకు రాబోతున్నట్లు నాని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. విభిన్నమైన కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులతో పాటు అన్ని భాషల ప్రేక్షకులను అలరించబోతున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు నమ్మకంగా ఉన్నారు తాజాగా ఈ సినిమా లో హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ పాత్ర గురించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. ట్రైలర్ లో కానీ, అంతకు ముందు కానీ ప్రియాంక మోహన్ పోషించిన చారులత పాత్ర గురించి పెద్దగా రివీల్ చేయలేదు. కానిస్టేబుల్ చారులతగా ప్రియాంక మోహన్ కనిపించబోతున్నట్లు చిత్ర యూనిట్ సభ్యులు చెప్పుకొచ్చారు. అయితే ఆమె పాత్ర చాలా స్పెషల్ గా ఉంటుంది అనే వార్తలు వస్తున్నాయి. %ూశ్రీంశీ =ఝుం% - 'భూల్ భులయా 3'లో ఖిలాడీ అక్షయ్? చారులత కానిస్టేబుల్ పాత్రే అయినా కూడా కథ లో అత్యంత కీలక మలుపు ఈమె పాత్ర వల్లే ఉంటుందట. అంతే కాకుండా సినిమా మొత్తం కూడా ఈ పాత్ర ఉంటుందని తెలుస్తోంది. వివేక్ ఆత్రేయ సినిమాల్లో హీరోయిన్ కి చాలా ప్రాముఖ్యత ఉంటుంది. ఆ విషయం ఆయన గత చిత్రాలను చూస్తే అర్థం అవుతుంది. కనుక చారులత కూడా ఈ సినిమాలో చాలా స్పెషల్ గా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. చిత్ర యూనిట్ సభ్యులు కూడా ఈ విషయాన్ని ఇటీవల ఆఫ్ ది రికార్డ్ చెప్పుకొచ్చారు. %ూశ్రీంశీ =ఝుం% - ఆ పాటకి తమన్నా కి 2 కోట్లా? ఈ సినిమాలో నాని, ప్రియాంక అరుల్ మోహన్ పాత్రలతో పాటు ఎస్ జే సూర్య పాత్ర అత్యంత కీలకంగా ఉంటుందని సమాచారం అందుతోంది. తమిళంతో పాటు ఇతర భాషల్లో కూడా సరిపోదా శనివారం సినిమాను విడుదల చేయబోతున్నారు. తమిళంలో ఇప్పటికే ఎస్ జే సూర్య వల్ల మంచి బజ్ క్రియేట్ అయ్యింది. ఇక హిందీ మరియు ఇతర భాషల్లో విడుదల సమయం వరకు ప్రమోషన్ చేయడం ద్వారా క్రేజ్ పెంచాలని భావిస్తున్నారు. నాని గత చిత్రాలు కమర్షియల్ గా ఆశించిన స్థాయిలో హిట్ అవ్వలేదు. కానీ ఈ సినిమా కచ్చితంగా బిగ్గెస్ట్ హిట్ గా నిలవడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది.